RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక
ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



మిస్ వరల్డ్ పోటీల్లో హెడ్ టు హెడ్ ఛాలెంజ్ సామాజిక సమస్యలపై స్పందించిన అదాల భామలు 72వ మిస్ వరల్డ్ పోటీల్లో కీలక భాగమైన హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ఫైనల్ హైదరాబాద్‌లోని హోటల్ ట్రైడెంట్‌లో అట్టహాసంగా జరిగింది. ఆఫ్రికా, ఆసియా, ఓషియానియా, అమెరికా, కరేబియన్ నుంచి ఐదుగురు చొప్పున మొత్తం ఇరవై మంది అందగత్తెలు సామాజిక సమస్యలపై తమదైన శైలిలో స్పందించారు. తమ వాక్చాతుర్యంతో అందరినీ ఆకట్టు-కున్నారు.



2లో

లారీని ఢీకొట్టిన కారు.. ఆరుగురి దుర్మరణం

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :244 | శనివారం 24 మే 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in





# తెలంగాణ అభివృద్ధికి కేంద్రంతో కలిసి పనిచేస్తా

రాష్ట్రాభివృద్ధికి కేంద్రంతో కలిసి పనిచేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నిధుల కోసం అవసరమైతే ప్రధాని మోదీని మరో 50 సార్లు కలిసేందుకు సిద్ధమన్నారు.

## మరో 50 సార్లయినా ప్రధానిని కలుస్తా

## త్వరలో నిమ్జ్‌లో హ్యుందాయ్ కార్ల పరిశ్రమ

## జహీరాబాద్ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

**జహీరాబాద్:,మనసాక్షి:** రాష్ట్రాభివృద్ధికి కేంద్రంతో కలిసి పనిచేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నిధుల కోసం అవసరమైతే ప్రధాని మోదీని మరో 50 సార్లు కలిసేందుకు సిద్ధమన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో శుక్రవారం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండా సురేఖ, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహాతో కలిసి రూ.494.67 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం జహీరాబాద్ పట్టణం పస్తాపూర్‌లో జరిగిన ప్రజాపాలన.. ప్రగతి బాట బహిరంగ సభలో ప్రసంగించారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలని.. ఆ తర్వాత రాష్ట్ర అభివృద్ధే తనకు ముఖ్యమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారంతో ముందుకు సాగుతున్నాయన్నారు. కేంద్రంపై అలిగితే రాష్ట్రాలకే నష్టమని పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ ప్రాంతంతో మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఉన్న అనుబంధం విడదీయలేనిదని సీఎం రేవంత్ అన్నారు. తుది శ్వాస వరకు ఆమె మెదక్ ఎంపీగా, ప్రధానిగా దేశానికి సేవలు అందించారని గుర్తుచేసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో నిమ్జ్ నిర్లక్ష్యానికి గురైందని, అభివృద్ధి కుంటుపడిందని ధ్వజమెత్తారు. "రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత నిమ్జ్ భూసేకరణ వేగవంతం చేసి భూములు కోల్పోతున్న రైతులకు పరిహారాన్ని భారీగా పెంచాం. భూములు ఇస్తున్న 5,612 మంది రైతు కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం. త్వరలోనే బాధిత కుటుంబాలతో ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసి ఇళ్ల మంజూరు పత్రాలు అందించే బాధ్యతను మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డికి అప్పగిస్తున్నా. త్వరలోనే నిమ్జ్‌కు హ్యుందాయ్ కార్ల పరిశ్రమ రాబోతోంది. ఇది చెప్పడానికి సంతోషంగా ఉంది.కేంద్రీయ విద్యాలయం వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో సంజీవరెడ్డి, మదన్‌మోహన్‌రావు, అంజిరెడ్డి, దామోదర్ రాజనర్సింహా, కొండా సురేఖ, సురేష్ షెట్కార్, షబ్బీర్ అలీ, కలెక్టర్ వల్లూరు క్రాంతి, మాణిక్‌రావుఅదానీ, అంబానీతో ఆడబిడ్డల పోటీ

రాష్ట్ర ఆడబిడ్డలు అదానీ, అంబానీలతో పోటీ పడేలా ఐదేళ్లలో కోటి మందిని కోటీశ్వరులను చేస్తానని మాట ఇస్తున్నా. అమ్మగారి ఇంటికి వెళ్లాలన్నా.. అమ్మోరును దర్శించుకోవాలన్నా గతంలో మహిళలు బస్సు ఛార్జీల కోసం ఇంటాయనను అడగాల్సి వచ్చేది. ఇప్పుడు ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్నారు. ఇందుకోసం 18 నెలల్లో రూ.5,500 కోట్లు విడుదల చేశాం. స్వయం సహాయక సంఘాలకు గతేడాది రూ.20 వేల కోట్లు, ఈ ఏడాది రూ.21 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. 600 బస్సులను మహిళలు ఆర్టీసీకి అద్దెకు ఇస్తున్నారు.

# కొత్త పింఛన్ల కోసం ఎదురుచూపులు

**పెన్ పహాడ్ మే 23 మన సాక్షి:**

ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆసరా పింఛన్ రూ. 4000, వికలాంగులకు రూ. 6000, ఎప్పుడు ఇస్తారు అని లబ్ధిదారులు ఆశగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర నడుస్తున్న ఇంకా ఆసరా పింఛన్ పెంచలేదని వాపోతున్నారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం అర్హులు పింఛన్ కోసం దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం లేకుండా 2018లో వెబ్ సైట్ నిలిపివేసింది. ప్రస్తుత ప్రభుత్వంలో పింఛన్ల కోసం గ్రామపంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాల్లో దరఖాస్తులు అందజేసిన పింఛన్లు మంజూరు కావడం లేదని మంజూరు చేయాలని వృద్ధులు, దివ్యాంగులు, చెప్పులు అరిగేలా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు .తెలంగాణలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, గీతా కార్మికులు, బీడీ కార్మికులు, హెచ్ఐవి ఎయిడ్స్ ఉన్నవారు రాష్ట్ర ప్రభుత్వం అందించే పెన్షన్ తో లబ్ధి పొందుతున్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పింఛన్లను పెంచి ఇస్తామని హామీ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆసరా పింఛన్ రూ.4000, వికలాంగులకు రూ. 6000 ఎప్పుడు ఇస్తారు అని లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వివిధ వర్గాలకు ఇస్తున్న పింఛన్ రూ.2016 నుండి 4 వేలకు వికలాంగుల పింఛను నాలుగు వేలు నుండి 6000 రూపాయలకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు




ఎన్నికల హామీని అమలు చేయకపోవడంపై లబ్ధిదారులు నిరుత్సవ పడుతున్నారు. దీనికి తోడు అర్హులు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లేకుండా ప్రభుత్వం వైబ్సైట్ను నిలిపివేసింది ఆసరా పింఛన్ అర్హత వయసు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 65 సంవత్సరముల నుండి 57 సంవత్సరములకు తగ్గించింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో కూడా దరఖాస్తులు చేసుకున్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్లు పెంచి వచ్చే నెల నుంచి లబ్ధిదారులకు అందించాలని పలువురు వృద్ధులు వికలాంగులు కోరుతున్నారు. 2018 సంవత్సరము నుండి కొత్త పింఛన్ కొరకు దరఖాస్తు చేసుకొనుటకు వెబ్సైటు బందు ఉండటం వలన కొన్ని వేల మంది వితంతువులు వికలాంగులు పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దయ గుణంతో ఆసరా పింఛన్లు దివాంగుల పెన్షన్ పెంచాలని కొత్తవారికి అవకాశం కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు..

# యధావిధిగా డిఎస్సీ, టెట్ పరీక్షలు



**న్యూఢిల్లీ: ,మనసాక్షి:** ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ, టెట్‌కు లైన్ క్లియర్ అయింది. ఇప్పటికే విడుదలైన డీఎస్సీ షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. టెట్, డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ వాయిదా వేయాలని కోరుతూ ఆరుగురు అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అభ్యర్థులు లేవనెత్తిన అంశాల్లో సరైన కారణాలు లేవని అభిప్రాయపడిన ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది. ఏవైనా సమస్యలు ఉంటే హైకోర్టులోనే పిటిషన్ దాఖలు చేయాలని జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం సూచించింది. టెట్, డీఎస్సీ షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుందని ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఏప్రిల్ 20న నోటిఫికేషన్ జారీ చేసింది. జూన్ 6 నుంచి జులై 6 వరకు సీబీటీ- విధానంలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

**షెడ్యూల్ వాయిదాను తిరస్కరించిన సుప్రీం**



# బెంగుళూరులోనూ కరోనా కలకలం

## తొమ్మిదేళ్ల చిన్నారికి కోవిడ్-19 పాజిటివ్ నిర్ధారణ

**బెంగళూరు:,మనసాక్షి:** కర్నాటక రాజధాని బెంగళూరులో ఓ తొమ్మిదేళ్ల చిన్నారికి కోవిడ్-19 పాజిటివ్ నిర్ధారణ అయిందని ఆరోగ్య శాఖ అధికారులు శుక్రవారం తెలిపారు. ఆ చిన్నారికి మే 22న ర్యాపిడ్ యాంటీజెన్ టెస్ట్(ఆర్ఎటి) చేయగా పాజిటివ్ అని తేలిందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి హర్ష్ గుప్తా వెల్లడించారు. 'రోగిని బెంగళూరులోని కలాసిపాల్యలోని వాణి విలాస్ హాస్పిటల్‌లో చేర్చాం. ప్రస్తుతం ఆ చిన్నారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఆయన పేర్కొన్నారు. బెంగళూరు రూరల్ జిల్లాలోని హోస్‌కోటెకు చెందింది ఆ చిన్నారి అని ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. కర్నాటకలో 16 కోవిడ్-19 యాక్టివ్ కేసులు ఉన్నట్లు కర్నాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండు రావు మే 21న ధృవీకరించారు. కాగా ఇండియాలో మే 19 నాటికి మొత్తం 257 కోవిడ్19 యాక్టివ్ కేసులు ఉన్నట్లు- తేలింది.

# తెల్ల ఏనుగులా కాళేశ్వరం ప్రాజెక్ట్



## పునాదులు లేకుండా కట్టిన ఏకైక నిర్మాణం

## కమిషన్ నోటీసులు ఇస్తే విపరీత వ్యాఖ్యలా

## తప్పు చేయకుంటే విచారణ కురావాలి

## బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్: ,మనసాక్షి:** కాళేశ్వరంలో అక్రమాలు తేల్చేందుకే దేశంలోనే పేరు మోసిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఘోష్ ఆధ్వర్యంలో కమిషన్ వేశామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. తప్పు చేయకుంటే నోటీసులు ఇచ్చినప్పుడు హాజరు కాకుండా అనవసర వాదనలు ఎందుకని అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్కతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏ తప్పూ చేయకుంటే నోటీసు ఇవ్వగానే అంత ఉలుకు ఎందుకని ప్రశ్నించారు. నోటీసు ఇవ్వగానే కమిషన్‌ను తప్పుబడుతూ మాట్లాడటం విచారకరమన్న ఉత్తమ్.. ఇందిరగాంధీ లాంటి వాళ్లే కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారని గుర్తు చేశారు. నోటీసులు ఇచ్చాక జ్యుడీషియల్ కమిషన్‌నే కించపరిచేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. చట్టపరమైన చర్యలు తీసుకునేందుకే జ్యుడీషియల్ కమిషన్ వేశామన్నారు. బాంబులు వేశారని చెబుతున్నారు.. అప్పుడు మీరే ప్రభుత్వంలో ఉన్నారు. మేడిగడ్డపై బాంబులు వేస్తే అప్పుడు ఎఫ్ఐఆర్‌లో ఎందుకు పేర్కొనలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తెల్ల ఏనుగుతో పోల్చుతూ కాగ్ నివేదికలో పేర్కొంది. భారాస నేతలు జేబులు నింపుకొనేందుకు మేడిగడ్డ ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. డీపీఆర్‌లో పేర్కొన్న ప్రదేశం కాకుండా మరోచోట ప్రాజెక్టు కట్టారు. నాలుగు రెట్లు- వ్యయం పెరిగిన ప్రాజెక్టుతో అదనపు ఆయకట్టు- నామమాత్రంగా పెరిగింది. కేవలం కమిషన్ల కోసమే ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. కాళేశ్వరం తెల్ల ఏనుగుగా మారబోతోందని కేంద్ర సంస్థలు చెప్పాయి. భారాస ఎంపీల మద్దతుతోనే ఎన్డీఎస్ఏ చట్టం వచ్చింది. కాళేశ్వరం డీపీఆర్, రీడిజైన్, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ఎన్డీఎస్ఏ చెప్పింది. ప్రాజెక్టును పునఃవినియోగంలోకి తేవడంపై మేం చాలా అధ్యయనం చేస్తున్నాం. ప్రాజెక్టు పునాదుల్లోనే ఎన్నో లోపాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కూలిపోయిన ప్రాజెక్టును అద్భుతమని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు.

## కవిత లేఖపై స్పందించాల్సిన

# అసవరం లేదు

డాడీ..డాటర్ వ్యవహారంతో మాకేం పని

కుటుంబ పార్టీలతో దేశానికి నష్టం: కిషన్ రెడ్డి

కుటుంబ పార్టీలు ప్రజల కొంపలు ముంచుతాయన్నారు. ఆ ఉత్తరం ఓ డ్రామా.. డాడీ డాటర్‌ల మధ్య మాటలు లేవని ఇప్పడే తెలిసిందన్నారు. ఆ పార్టీ గురుంచి పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.



2లో..

# అవును నేనే లేఖ రాసా

## అయినా అది ఎలా లీకయ్యిందన్నదే ప్రశ్న

## కెసిఆర్ దేవుడు...ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయి

## ఉన్న విషయాలనే లేఖ ద్వారా తెలియ చేశా

## ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

**'నేను నాకొడుకు గ్రాడ్యుయేషన్ సెర్మనీ పూర్తి చేసుకుని అమెరికా నుంచి వెళ్లి వచ్చే లోపల మరేదో లేఖ లీకైందని చెప్పి గత రెండు మూడు రోజులుగా హంగామా జరుగుతున్నట్లు- తెలుస్తోంది.**



2లో..

# అవును నేనే లేఖ రాసా

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు లేఖ రాయడంపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. కేసీఆర్‌కు తాను లేఖ రాశానని చెప్పారు. రెండు వారాల క్రితమే తాను లేఖ రాశానని.. ఆ లేఖ ఎలా లీక్ అయ్యిందో తనకు అర్థం కావడం లేదన్నారు. అమెరికా నుంచి హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న కవితను మీడియా ప్రతినిధులు లేఖ అంశంపై ప్రశ్నించారు. దీనికి స్పందించిన కవిత.. నిజమే ఆ లేఖ తానే రాశానని స్పష్టం చేశారు. ఇదే సమయంలో కొన్ని సంచలన కామెంట్స్ చేశారామె. నేను కేసీఆర్‌కు లేఖ రాశాను. రెండు వారాల క్రితమే కేసీఆర్‌కు లేఖ రాశాను. నా అభిప్రాయాలను లేఖ ద్వారా తెలియజేశాను. కేసీఆర్‌కు రాసిన లేఖ ఎలా లీక్ అయిందో తెలియడం లేదు. కేసీఆర్ దేవుడు.. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయి. కేసీఆర్‌కు నేను రాసిన లేఖ బయటకు వస్తే.. పార్టీలో ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటీ-. కేసీఆరే మా నాయకుడు. కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తాం. లేఖ రాయడంలో పర్సనల్ ఎజెండా ఏమీ లేదని కవిత చెప్పుకొచ్చారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ ముందుకు పోతుందని వెల్లడించారు. తనకు పార్టీ, కేసీఆర్‌తో ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ప్రతిపక్ష నాయకులు సంబర పడొద్దని.. వాళ్లకు కోతికి కొబ్బరి చిప్పదొరికినట్టయ్యిందన్నారు. 'నేను నాకొడుకు గ్రాడ్యుయేషన్ సెర్మనీ పూర్తి చేసుకుని అమెరికా నుంచి వెళ్లి వచ్చే లోపల మరేదో లేఖ లీకైందని చెప్పి గత రెండు మూడు రోజులుగా హంగామా జరుగుతున్నట్లు- తెలుస్తోంది. ఈ సందర్భంగా నేను చెప్పదలుచుకున్నది ఒక్కటే. రెండు వారాల కిందట కేసీఆర్‌కి లేఖ రాయడం జరిగింది. గతంలో కూడా నా అభిప్రాయాలను కేసీఆర్‌కు లేఖ ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ సారి కూడా లేఖ రాశాను. నేను మొన్ననే చెప్పాను. కుట్రలు కుతంత్రాలు జరుగుతున్నాయి అని. చెప్పిన కొద్ది రోజుల్లోనే నేను అంతర్గతంగా కేసీఆర్ కి రాసిన ఉత్తరం బహిర్గతం
కావడంతో పార్టీలో ఏం జరుగుతుందో అన్నది మనమందరం ఆలోచించాల్సిన విషయం. నేను వేరే విషయాలు ఏం చెప్పలేదు. నేను కేవలం పార్టీలో అన్ని స్థాయిల్లో ఉన్న నాయకులందరూ అనుకుంటున్న విషయాలు దాదాపు సగం తెలంగాణ ప్రజలు అనుకుంటు-న్న విషయాలను మాత్రమే నేను పెద్ద ఎత్తున చెప్పడం జరిగింది. తనకు ఎలాంటి పర్సనల్ ఎజెండా లేదు. తనకు వ్యక్తిగతంగా ఎవరి మీద ద్వేషం లేదు. ఎవరి మీద ప్రేమ లేదు. కానీ నేను రాసిన లేఖ. అంతర్గతంగా రాసిన లేఖ బహిర్గతమైందంటే దీని వెనుక ఉన్నది ఎవరు అనేది ఆలోచించుకోవాల్సిన విషయమని కవిత వ్యాఖ్యానించారు.

# కేంద్రానికి భారీగా డివిడెండ్


## 2.69 లక్షల కోట్ల రూపాయలు చెల్లించనున్న ఆర్‌బిఐ

ముంబై: కేంద్రంలోని మోదీ సర్కారుకి ఆర్‌బిఐ భారీగా నజరానా ఇస్తోంది. ఏకంగా కేంద్ర ప్రభుత్వానికి రూ. 2.69 లక్షల కోట్ల డివిడెండ్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇవ్వబోతోంది. 2025 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ 2.69 లక్షల కోట్ల రూపాయల రికార్డు డివిడెండ్‌ను చెల్లించనుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేంద్రానికి రూ. 2,68,590.07 కోట్ల మిగులును బదిలీ చేయడానికి శుక్రవారం ఆమోదం తెలిపింది. కాగా, ఇటీవల కేంద్రం ప్రకటించిన యూనియన్ బడ్జెట్‌లో ఆర్‌బీఐ సహా ప్రభుత్వ రంగ బ్యాంకుల డివిడెండ్ల రూపంలో కేంద్ర ఖజానాకు రూ.2.56 లక్షల కోట్లు సమకూరుతాయని కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. అయితే, ఇప్పుడు ఒక్క ఆర్‌బీఐనే అంచనాకు మించి డివిడెండ్ కేంద్రానికి చెల్లిస్తోంది.ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన, భారత రిజర్వ్ బ్యాంక్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ 616వ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

# కవిత లేఖపై స్పందించాల్సిన అసవరం లేదు

హైదరాబాద్: కెసిఆర్‌కు ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ పూర్తి అంతర్గత విషయం అని.. దానికి అంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఓ మునిగిపోతున్న నావ అని అన్న ఆయన.. అలాంటి పార్టీలో ఇలాంటి ఘటనలు జరగడం మామూలే అని పేర్కొన్నారు. డాడీ-డాటర్ ఉత్తరం ఓ డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత ఎందుకు ఉత్తరం రాశారు తనకు తెలియదని.. కానీ, కెసిఆర్, కవితల మధ్య మాటలు లేవని ఉత్తరం ద్వారా తెలిసిందని పేర్కొన్నారు.
కుటుంబ పార్టీలు దేశానికి ప్రమాదకరమని అన్నారు. కెసిఆర్ సొంతపార్టీ ఎమ్మెల్యేలనే దగ్గరకు రానివ్వరని కిషన్ రెడ్డి తెలిపారు. 14 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న తనకే అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని పేర్కొన్నారు. కేంద్రమంత్రి అయ్యాక కూడా కెసిఆర్ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని మండిపడ్డారు. పార్టీ కేడర్‌ను కెసిఆర్ కలవట్లేదని స్వయంగా కవిత తనతో చెప్పిందని, బిఆర్ఎస్ పార్టీ డాడీ, డాటర్, సన్, సన్-ఇన్ లా.. పార్టీ అని విమర్శించారు.ఇకపోతే సైనికులను కించపరిచేలా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం సరికాదని, దేశం ప్రశాంతంగా ఉందంటే సైనికులే కారణమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..2018 ఎన్నికలప్పుడే బిఆర్ఎస్ పొత్తు అంటే వ్యతిరేకించామని, రాజకీయంగా మమ్మల్ని తిట్టండి, సైనికులను కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సర్జికల్ స్ట్రైక్ పై మాజీ సిఎం కెసిఆర్, కవిత ఆధారాలు అడిగారని అదే తరహాలో ఇప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వస్తే మేడిగడ్డపై సీబీఐ విచారణ చేయిస్తామని తమ మేనిఫెస్టోలో పెట్టామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు. బీటలు వారుతున్న పరిస్థితిలో కాంగ్రెస్ కు తెలివి వచ్చిందని.. సీబీఐ విచారణకు ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షుడుగా తాను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబ పార్టీలు ప్రజల కొంపలు ముంచుతాయన్నారు. ఆ ఉత్తరం ఓ డ్రామా.. డాడీ డాటర్‌ల మధ్య మాటలు లేవని ఇప్పుడే తెలిసిందన్నారు. ఆ పార్టీ గురుంచి పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఆ పార్టీ కి భవిష్యత్తు లేదని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ ప్రత్యామ్నాయం అని ప్రజలు అనుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు... రేవంత్ రెడ్డి సర్టిఫికెట్ కోసం తాను పని చేయడం లేదని.. తాను దుప్పటి కప్పుకుని పడుకుంటానని... రేవంత్ రెడ్డి ఏమీ కప్పుకుని పడుకుంటారు... నాకైతే తెలియదని వ్యాఖ్యానించారు. నక్సలైట్ ఎన్‌కౌంటర్లపై కిషన్ రెడ్డి మాట్లాడారు. టెర్రరిస్టు కార్యకలాపాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన వ్యక్తిని నేను. నక్సలైట్లతో చాలాసార్లు చర్చలు జరిగాయి. చాలా మంది బయటకు వచ్చారు.. ఈ రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రులు అయ్యారు. హింసకు తావులేదు. జనజీవన స్రవంతి లోకి రావాలని మేము కోరుతున్నాం. తుపాకిల ద్వారా హింస ద్వారా ఏమీ సాధించలేరుని వ్యాఖ్యానించారు. రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు... ధాన్యం కొనుగోలు పై ప్రభుత్వం దృష్టి సారించి పూర్తిగా చేయాలని కోరుతున్న. 53 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించేందుకు కేంద్రం రాష్ట్రంతో ఒప్పందం. ఇంకా అదనంగా తీసుకునేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది.. ధాన్యం సేకరణ లో రాష్ట్ర ప్రభుత్వం పై నయా పైసా భారం పడదు. అదనపు సెంటర్ లు అయినా ఓపెన్ చేసి రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరుగుతాయనే నమ్మకం నాకు లేదు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన బీజేపీ సిద్ధమేనని కేంద్ర మంత్రి తెలిపారు. ఢిల్లీకి రేవంత్ కప్పం కడుతున్నారని పునరుద్ఘాటించారు.

# మళ్లీ జడలు విప్పుతున్న కరోనా



విజయవాడ/హైదరాబాద్,యావత్ ప్రపంచాన్నీ వైరస్‌తో వణికించిన కరోనా మహమ్మారి మళ్లీ జడలు విప్పుతోన్న సూచనలు కనిపిస్తున్నాయి. దేశంలో గత నాలుగు రోజులుగా అక్కడక్కడా కరోనా మాట వినిపిస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయి. అయితే, తాజాగా తెలంగాణలో కరోనా కేసు నమోదు నమోదైంది. హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఒక డాక్టర్‌కు
కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపోతే కడపలో కరోనా పాజిటివ్ కేసు నమోదు అయ్యింది. నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన 75 ఏళ్ల మహిళ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం కడప రిమ్స్‌లో చేరింది. వృద్ధురాలికి తీవ్ర జ్వరం ఉండటంతో అనుమానించిన వైద్యులు గత రాత్రి కరోనా పరీక్షలు చేశారు. ఈ నేపథ్యంలో ఆమెకు కరోనా సోకినట్లు- రిమ్స్ వైద్యులు తేల్చారు. వృద్ధురాలికి వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. ఇక కడప జిల్లాలో మరోసారి మొదటిగా ఒక కరోనా కేసు వెలుగులోకి రావడంతో జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక నిన్న విశాఖలో ఓ మహిళకు కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఏపీలో ఇప్పటి వరకు రెండు కరోనా కేసులు నమోదు అయ్యాయి. విశాఖలో వివాహితకు కరోనా పాజిటివ్ అని తేలింది. మద్దెలపాలెంలోని పిఠాపురం కాలనీకి చెందిన 28 ఏళ్ల మహిళకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వివాహిత చలి జ్వరం, తీవ్రమైన దగ్గుతో ఓ ప్రైవేటు- ఆస్పత్రిలో చేరగా.. వైద్య పరీక్షల్లో కోవిడ్ 19గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఆరోగ్య శాఖ అధికారులు కేజీహెచ్‌లో మరోసారి శాంపిల్‌ను పరీక్షించగా అది కూడా పాజిటివ్ గానే నిర్ధారణ అయ్యింది. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండగా వైద్యులు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేయగా హోం ఐసోలేషన్‌లో ఉంచారు. ఆ వెంటనే ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మద్దెలపాలెంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. వివాహిత కుటుంబ సభ్యులందరికీ కరోనా పరీక్షలు నిర్వహించేందుకు నమూనాలు సేకరించి కేజీహెచ్‌కు పంపించారు. వారందరూ కూడా హోం ఐసోలేషన్‌లో ఉండాలని వైద్యులు సూచించారు. కాగా.. ఇప్పటికే ఏపీ వైద్య ఆరోగ్య శాఖ కరోనాకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన ఆదేశాలిచ్చింది. గ్రూప్‌గా ఉన్న చోట తిరగవద్దు అంటూ పలు ఆదేశాలను ఈనెల 21నే వైద్య ఆరోగ్య శాఖ ఇచ్చింది.ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మాస్కులు కచ్చితంగా వాడాలని పేర్కొంది. అలాగే చలి జ్వరం , దగ్గు, అలసట, గొంతునొప్పి, రుచి-వాసన కోల్పోవడం, తలనొప్పి, కండరాల నొప్పులు, బాడీ పెయిన్స్, ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, వికారం, వాంతులు, విరోచనాలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. రైల్వేస్టేషన్లు , బస్టాండ్లు విమానాశ్రయాలు వంటి వాటిలో కోవిడ్ నిబంధనలు పాటించాలని ఏపీ ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది.

# ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ ఏర్పాటు

**బిసిలిలకు పదివే సబ్సిడీ అందించాలని వినతి**

**క్లీన్ ఎనర్జీకి సహకరించాలని కేంద్రమంత్రికి వినతి**

**కేంద్రమంత్రి జోషితో చర్చించిన చంద్రబాబు**

**ట్విట్టర్ ద్వారా వివరాలు వెల్లడించిన సిఎం**



న్యూఢిల్లీ:ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. కేంద్రమంత్రులతో సీఎం వరుసగా భేటీలు అవుతున్నారు. శుక్రవారం ఉదయం న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషితో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సమావేశంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం స్పందించారు. న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సమావేశం సంతృప్తిని ఇచ్చిందన్నారు. పీఎం సూర్యఘర్ ముక్తి బిజిలి యోజన రూఫ్ టాప్ సోలార్ కెపాసిటీ- అలోకేషన్ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు అనుమతి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. 20 లక్షల ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ ఏర్పాటు లక్ష్యాన్ని సాధించేందుకు సహకరించాలని కోరామన్నారు. ప్రతి నియోజకవర్గంలో బీసీలకు పదివేల రూపాయల వరకూ సబ్సీడీతో సోలార్ రూఫ్ టాప్‌లో సోలార్ ప్యానల్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు- వెల్లడించామని చెప్పారు. కేంద్ర సహకారంతో విద్యుత్తు ధరలు తగ్గించడంతో పాటు- క్లీన్ ఎనర్జీకి తమ వంతు సహకారం అందిస్తామని వెల్లడించినట్లు- చంద్రబాబు ట్వీట్ చేశారు. కాగా.. ఉదయం కేంద్రమంత్రి ప్రహాద్ జోషిని సీఎం చంద్రబాబు కలిశారు. ఈ సందర్భంగా పీఎం సూర్య ఘర్ యోజన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు రూఫ్‌టాప్ సోలార్ కేటాయింపులు ఇవ్వాలని సీఎం కోరారు. హరిత ఇంధనాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద రూఫ్‌టాప్ సోలార్ సామర్థ్య కేటాయింపుల కోసం ఓ ప్రతిపాదనను సమర్పించారు. 2025 జనవరిలో ఏపీడిస్కంలు సమర్పించిన ప్రతిపాదనకు త్వరితగతిన ఆమోదం తెలపాలని కేంద్రాన్ని కోరారు. ఈ ప్రతిపాదన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు ఉచిత రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్‌లు లభిస్తాయని. అలాగే బీసీ గృహాలకు కిలోవాట్‌కు రూ.10,000 చొప్పున 2 కిలోవాట్ల వరకు అమర్చుకునేలా సబ్సీడీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాష్ట్ర క్లీన్ ఎనర్జీ పాలసీ 2024-29 లో భాగంగా అదనంగా 72.6 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని, ఇందులో 40 గిగావాట్ల సౌరశక్తిని లక్ష్యంగా పెట్టు-కుందని.. ఇది సామాన్యులకు కూడా సౌరశక్తిని అందుబాటు-లోకి తీసుకు వస్తుందన్నారు. ప్రతిపాదిత యుటిలిటీ- నేతృత్వంలోని రూఫ్‌టాప్ మోడల్ ఏపీ విద్యుత్ కొనుగోలు వ్యయాలను తగ్గించడంతో పాటు-, బలహీన వర్గాలకు సాధికారత కల్పిస్తుందని, ఉద్యోగ కల్పనను ప్రోత్సహిస్తుందన్నారు. కేంద్రం సహకరిస్తే ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన వినియోగంలో దేశానికి ముమ్మందు మార్గనిర్దేశర చేయగలదని, ఒక బెంచ్‌మార్క్‌ను నెలకొల్పుతుందని సీఎం చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రక్షణ, ఏరోస్పేస్ రంగాలలో ఆంధ్రప్రదేశ్ దూరదృష్టిని కేంద్ర రక్షణ మంత్రికి సీఎం వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కీలక ప్రాంతాల్లో
పారిశ్రామిక వృద్ధికి
అవసరమైన మౌలిక సదుపాయాలు, పరిశోధన సహకారం, వ్యూహాత్మక సంస్థాపనలతో కూడిన సమగ్ర ప్రణాళికను వివరించారు. ఈ ప్రతిపాదనలలో ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ యూనిట్ల అభివృద్ధి, కీలక తయారీ యూనిట్ల పునరుద్ధరణ, స్వదేశీ విమానయాన కార్యక్రమాలకు మద్దతు, టెస్టింగ్, శిక్షణా కేంద్రాల ఏర్పాటు, ప్రత్యేకంగా స్థానికంగా లభించే సామర్థ్యాలను ప్రోత్సహించడానికి తగ్గ రక్షణ కేంద్రాల సృష్టి ఉన్నాయన్నారు. పటిష్టమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి,
క్రియాశీలక విధాన వాతావరణంతో ఆత్మనిర్భర్ భారత్‌ను రక్షణ ఉత్పత్తి, ఆవిష్కరణల ద్వారా ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించడానికి ఆంధప్రదేశ్ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం

## వేకువ జాము కావడంతో తప్పిన ముప్ప

విశాఖపట్టణం: ఉక్కునగరం విశాఖ స్టీల్ ప్లాంట్ లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఎస్ఎంఎస్-2 లో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. వెంటనే అప్రమత్తమైన స్టీల్ ప్లాంట్ అగ్నిమాపక సిబ్బందిమంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఆస్తి నష్టంపై అధికారులు అంచనా వేస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. అయితే ప్రమాద సమయంలో కార్మికులు విధుల్లో లేకపోవడంతో పెను ముప్పు తప్పింది. అగ్నిప్రమాదం తెల్లవారుజామున జరగడంతో కార్మికులు విధులకు హాజరు కాలేదు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ఈ ఘటనపై స్టీల్ ప్లాంట్ అధికారులు ఇంతవరకూ స్పందించలేదు. ఆస్తి నష్టం ఏ మేర జరిగిందనే విషయాలు తెలియరాలేదు. దీనిపై అధికారులు అంచనా వేస్తున్నారు. స్టీల్ ఎ÷-లాంట్ ఎస్ఎంఎస్-2లో ద్రవపు ఉక్కు ప్రమాదాలు జరుగుతుంటాయని కార్మికులు చెబుతున్నారు. అయితే ఈ ప్రమాదంలో కార్మికులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో యాజమాన్యం ఊపిరి పీల్చుకుంది. ఒకవైపు కార్మికులు చేస్తున్న దీక్ష.. మరోవైపు ఈ ప్రమాదం జరగడం.. సమయానికి కార్మికులు విధులకు వెళ్లకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని అంటున్నారు. కాగా, విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు సమ్మె చేపట్టారు. మంగళవారం నుంచి కాంట్రాక్ట్ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నారు. వారి సమ్మెకు సంఘీభావంగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు సైతం ఒకరోజు సమ్మె చేపట్టారు. ఉద్యోగులకు నోటీసులు.. కార్మికుల తొలగింపునకు నిరసనగా విధులు బహిష్కరించాలని నిర్ణయించారు. తొలగించిన 2 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను తక్షణం విధుల్లోకి తీసుకోవాలని, రెగ్యులర్ ఉద్యోగులకు 8 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణం చెల్లించాలని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేస్తున్నట్లు- ప్రకటించాలన్న డిమాండ్లతో కార్మికులు సమ్మెకు దిగారు. మరోవైపు కార్మికులకు మద్ధతుగా ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. స్టీల్ ప్లాంట్‌లో విధుల నుంచి తొలగించిన 2 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని వెంటనే విధుల్లోకి తీసుకోవడంతోపాటు- వారి డిమాండ్లను కూడా యాజమాన్యం పరిష్కరించాలని షర్మిల డిమాండ్ చేశారు. కార్మికుల సమ్మెకు మద్దతుగానే తాను నిరాహార దీక్షకు దిగినట్లు తెలిపారు. బుధవారం ఉదయం హైదరాబాద్ నుంచి విశాఖ చేరుకున్న షర్మిల.. స్టీల్ ప్లాంట్ వద్ద దీక్ష ప్రారంభించారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని సమ్మె చేస్తున్న కార్మికులకు ఆమె మద్దతు తెలిపారు.

## హెరాల్డ్ కేసులో రేవంత్ పేరు ప్రస్తావన

హైదరాబాద్:నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరును ఇడి ప్రస్తావించడంతో సిఎం అవినీతి బండారం మొత్తం బయటపడిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. యంగ్ ఇండియా సంస్థకు విరాళాలు ఇస్తే పదవులు ఇప్పిస్తానని రేవంత్ రెడ్డి ప్రలోభ పెట్టాడని ఇడి నమోదు చేసిన చార్జిషీట్‌తో సిఎం అవినీతి సామ్రాజ్యం బట్టబయలైందని అన్నారు. అధికారం కోసం ముఖ్యమంత్రి కాకముందే కాంగ్రెస్ పార్టీ పెద్దలకు వందల కోట్లు కట్టబెట్టిన వ్యవహారం కుండబద్దలు కొట్టినట్టయిందని పేర్కొన్నారు. వందల కోట్లతో మొదలైన రేవంత్ అవినీతి బాగోతం గత ఏడాదిన్నరలో సిఎం పదవిని అడ్డం పెట్టుకుని ఏకంగా వేల కోట్లకు చేరిందని ఆరోపించారు. దివ్యమైన తెలంగాణని దివాళా తీసి వేల కోట్లు కొల్లగొట్టడం వల్లే ఇడి కేసులో రేవంత్ రెడ్డి అడ్డంగా ఇరుక్కుపోయారని దుయ్యబట్టారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి,- పొంగులేటి తరహాలో చీకట్లో బిజెపి పెద్దల కాళ్లు పట్టుకుంటారా..? అని నిలదీశారు. ఇడి కేవలం చార్జిషీటులో పేరు పెట్టడం వరకే పరిమితం అవుతుందా.. లేక రేవంత్ రెడ్డిని విచారణను పిలిచి మొత్తం అవినీతి కుంభకోణాలను కక్కిస్తుందా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో రోజురోజుకూ పేట్రేగిపోతున్న అంతర్గత కుమ్ములాటలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కకావికల మైందని, పెరిగిపోతున్న తిరుగుబాట్లతో సిఎం కుర్చీ ఎప్పుడూ కూలిపోతుందో అనే భయం రేవంత్ రెడ్డిని అడుగడుగునా వెంటాడుతోందని అన్నారు. ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటు-న్న కాంగ్రెస్, ముఖ్యమంత్రి.. అ-టె-న్షన్ డైవర్షన్ కోసం రోజురోజుకూ చేస్తున్న చిల్లర చేష్టలు, కొత్త కుట్రలకు తెరపడినట్టే అని పేర్కొన్నారు. సిఎం రేవంత్‌కు పిల్లనిచ్చిన మామ సూదిని పద్మారెడ్డియే స్వయంగా కాళేశ్వరంలో అవినీతి జరగలేదనడంతో ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ పార్టీ ఫ్యూజులు ఒక్కసారిగా ఎగిరిపోయయని వ్యాఖ్యానించారు. కమీషన్లు లేనిదే ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక్క ఫైలు కదలడం లేదని స్వయంగా కేబినెట్ మంత్రి కొండా సురేఖ కుండబద్దలు కొట్టడంతో కాంగ్రెస్ నిర్వాకాలన్నీ వరుసగా వెలుగుచూస్తున్నాయని చెప్పారు.30 శాతం పర్సెంటేజీలు ఇవ్వనిదే సొంత ప్రభుత్వంలో పనులు కావడం లేదని సాక్షాత్తూ కాంగ్రెస్ ఎంఎల్ఎ అనిరుధ్ రెడ్డి ఆ పార్టీ బట్టలిప్పడంతో కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల ముందు ముఖ్యమంత్రి అవినీతి బాగోతం బట్టబయలు కావడంతో కుడితిలో పడిన ఎలుకలా కాంగ్రెస్ పార్టీ కొట్టు-కుంటోందని విమర్శించారు.

# ఆస్తుల పంపకంపై నాదెండ్లతో ఉత్తమ్ చర్చలు

విజయవాడ: నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలోనే ఉమ్మడి ఏపీలో తెలంగాణ బిల్లు పాస్ అయిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆ క్రెడిట్ అప్పటి స్పీకర్‌గా నాదెండ్లకు ఇవ్వాలన్నారు. ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. ఇరు రాష్ట్రాల విధానాలు, బెటర్ టెక్నాలజీ గురించి చర్చించినట్లు తెలిపారు. కాకినాడ పోర్ట్ నుంచి రైస్ ఎక్స్ పోర్ట్ చేస్తున్నామని.. ఇల్లీగల్ రైస్ కట్టడి గురించి మాట్లాడినట్లు చెప్పారు. ఆస్తుల బదలాయింపు గురించి మాట్లాడుకున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర విభజనలో సివిల్ స్లపై సగం బిల్డింగ్ ఏపీకి వెళ్ళిందని.. రెసిడెంట్స్ ప్లాట్ 16 పంజాగుట్టలో ఉన్నాయి. తెలంగాణకే రాబోతున్నాయని స్పష్టం చేశారు. తెలంగాణ సివిల్ స్లపై ఆఫీస్ బిల్డింగ్ ఇరుగ్గా ఉందని.. బయట మీటింగ్ లు పెట్టాల్సి వస్తోందన్నారు. ఫుడ్ రిలేటెడ్ డిపార్ట్ మెంట్ లు ఇక్కడే ఉండాలని ఈ ఏపీ బిల్డింగ్ అడిగినట్లు తెలిపారు. జూన్ 1 నుంచి పూర్తి బిల్డింగ్ మనకు
అప్పగిస్తున్నారని స్పష్టం చేశారు. సివిల్ స్లపై ఆస్తులపై చర్చలు జరిగాయని.. కార్పొరేషన్ కు ఉన్న ఆస్తుల బదిలీ మీద మాట్లాడుతున్నట్లు- వెల్లడించారు. అనంతరం ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడారు. ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు ఉండాలని... ఎవ్వరూ సమస్యలు ఎదుర్కోవద్దని.. ప్రజలకు మేలు చెయ్యాలని మా ఉద్దేశం. వీలైనంత త్వరగా మంచి వాతావరణంలో కలిసి ముందుకు వెళ్లాలని నిర్ణయం. 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఏపీ సివిల్ స్లపై భవన్ ను పూర్తిగా తెలంగాణకు అప్పగిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో అమల్లో ఉన్న టెక్నాలజి మార్పులను మేము అందుకుంటాం. తెలంగాణలో కొన్ని అద్భుతమైన సంస్కరణలు చేశారు. కాకినాడ నుంచి పిలిప్పిన్ కు బియ్యం ఎగుమతి చేస్తున్నాం.. దానికి అవసరమైన అన్ని సౌకర్యాల మీద చర్చించాం. ఆస్తుల బదిలీ జరగాల్సిన అవసరం ఉంది. రైతాంగానికి మేలు జరిగేలా ఆహార భద్రతలో లోపాలు లేకుండా చెయ్యాలని ఉద్దేశ్యం. జూన్ 12 నుంచి పాఠశాలల్లో సన్న బియ్యం అందించనున్నాం. ఎక్స్ పోర్ట్ మీద కూడా చర్చించాం... వినియోగదారులకు మేలు రకమైన బియ్యం అందుబాటు ధరలో ఉండాలనేది మా ఉద్దేశ్యం అని మంత్రి వ్యాఖ్యానించారు.

# కోటాలోనే ఎందుకీ ఆత్మహత్యలు

న్యూఢిల్లీ: రాజస్థాన్‌లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. కోటాలోనే ఇలాంటివి ఎందుకు చోటుచేసుకుంటున్నాయంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ ఏడాది ఇప్పటికే 14 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారంటూ నిలదీసింది. కోటా, ఐఐటీ- ఖరగ్‌పూర్‌లకు చెందిన ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్యల కేసులను విచారించిన జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం.. ఎఫ్ఐఆర్ నమోదులో పోలీసుల వైఖరిని తప్పుపట్టింది.ఐఐటీ- ఖరగ్‌పుర్‌కు చెందిన విద్యార్థి (22) ఆత్మహత్యకు సంబంధించిన కేసును సుప్రీం విచారించింది. మే 4న హాస్టల్ గదిలో ఉరివేసుకొని మరణించగా.. పోలీసులు మాత్రం మే 8న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేసు నమోదుకు నాలుగు రోజులు ఆలస్యం ఎందుకు అయ్యిందని సంబంధిత పోలీసు అధికారిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసులను తేలికగా తీసుకోవద్దని, చాలా తీవ్రత కలిగిన అంశాలని పేర్కొంది. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలకు సంబంధించి మార్చి 24న ఇచ్చిన తీర్పును ప్రస్తావించిన న్యాయస్థానం.. ఇటువంటి కేసుల్లో ఎఫ్ఐఆర్ త్వరగా నమోదుచేయడం ఎంతో ముఖ్యమని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా పోలీసు అధికారి, ఐఐటీ ఖరగ్‌పూర్ తరఫు న్యాయవాది ఇచ్చిన వివరణలపై సుప్రీం ధర్మాసనం అసంతృప్తి వ్యక్తంచేసింది. కోటాలో నీట్ కు సన్నద్ధమవుతోన్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకోగా.. ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడాన్ని ధర్మాసనం తప్పుపట్టింది. గతంలో న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ధిక్కరిస్తున్నారని, ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదని నిలదీసింది. సంబంధిత పోలీసు అధికారి విధి నిర్వహణలో విఫలమయ్యారని, కోర్టు ఆదేశాలను ఆయన పాటించలేదని పేర్కొంది. దీనిపై జులై 14 సదరు పోలీసు అధికారి హాజరై వివరణ ఇవ్వాలని సమన్లు జారీచేసింది. రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారు? కోటాలోనే విద్యార్థులు ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నారు? ఈ విషయంపై ఎందుకు ఆలోచించడం లేదని రాజస్థాన్ ప్రభుత్వం తరఫు న్యాయవాదిని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. ఇందుకు న్యాయవాది బదులిస్తూ.. ఆత్మహత్యల కేసులను పరిశీలించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు- చేశామని చెప్పారు.

## రూ.200 కోట్లు విలువ చేసే స్థలం కబ్జా

## జూబ్లీహిల్స్‌లో కూల్చేసి స్వాధీనం చేసుకున్న హైడ్రా

హైదరాబాద్: జూబ్లీహిల్స్‌లో దాదాపు రూ.200 కోట్లు విలువ చేసే రెండెకరాల పార్క్ స్థలాన్ని ఆక్రమణదారుల చెర నుంచి హైడ్రా విడిపించింది. ప్రభుత్వ స్థలాలన్ని కబ్జాచేయడమే గాకుండా తనదే స్థలం అంటూ సుప్రీం దాకా వెళ్లగా కోర్టు దానిని తిరస్కరించింది.దీంతో హైడ్రా రంగప్రవేశం చేసి స్థలంలో ఉన్న కట్టడాలను కూల్చేసి దానిని కాపాడింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 41 పెద్దమ్మగుడి సమీపంలో నాలాతో పాటు పార్క్ రహదారిని ఆక్రమించి నిర్మించిన భవనాలను హైడ్రా సిబ్బంది శుక్రవారం నేలమట్టం చేసింది. ఇంటిని అద్దెకు తీసుకొని ఆ ఇంటి యజమానికి తెలియకుండా చుట్టూ ఉన్న ప్రభుత్వ,
ప్రజావసరాల కోసం ఉద్దేశించిన స్థలాలను ఆక్రమించిన కబ్జాదారుడు.. హోటల్, హాస్టల్‌కు అద్దెక్కిచ్చి నెలకు రూ.10లక్షలు వసూలు చేస్తున్నాడు. ఈ విషయంపై హైడ్రాకు ఇంటి యజమాని ఫిర్యాదు చేయడంతో స్పందించిన హైడ్రా.. గతంలోనే కిరాయిదారుడికి నోటీసులు ఇచ్చింది. సదరు కిరాయిదారుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఆ నిర్మాణాలపై ఎలాంటి హక్కు లేదని.. రోడ్డు, నాలాను ఆక్రమించి భవనాలు ఎలా నిర్మిస్తారని ఆగ్రహం వ్యక్తం చేసింది. నాలాతో పాటు రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశించడంతో హైడ్రా రంగంలోకి దిగింది. దీంతో శుక్రవారం బుల్డోజర్లతో విరుచుకుపడి వాటిని నేలమట్టం చేసింది. ఆ ప్రదేశంలో జీహెచ్ఎంసీ చక్కటి పార్కను ఏర్పాటు- చేయనున్నట్టు- హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైడ్రా చర్యలను స్థానికులు అభినందించారు. ప్రభుత్వభూమిని కాపాడారని కొనియాడారు. ఈ కూల్చివేతల సందర్భంగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**నారాయణపేట టౌన్, మే 23,మన సాక్షి:**

బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శుక్రవారం విసి హాల్లో డిసిసి సమావేశానికి చైర్మన్ గా జిల్లా కలెక్టర్ , కన్వీనర్ గా లీడ్ బ్యాంక్ మేనేజర్ వ్యవహరించారు. ఈ సమావేశంలో వార్షిక ప్రణాళికా సంబంధించిన 2024%-%25 మార్చి'25 తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి 2514.18 కోట్లతో వృద్ధి. ఇది వార్షిక ప్రణాళికలో 76.93 శాతం మరియు మే సెగ్మెంట్ సంబందించి 153.92 కోట్లతో 61.04 శాతం ప్రగతి , మరియు ప్రదాన్యత రంగానికి 2070 కోట్లు రుణాలు మంజూరు చేయడం జరిగిందని ఎల్ డి ఎం విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాధాన్యత రంగాలయిన అగ్రికల్చర్ , ఎమ్మెస్ ఎం ఈ రంగాలకు త్వరిత గతిన అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి నారాయణపేట జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని బ్యాంకు అదికారులకు సూచించారు. రాజీవ్ యువ వికాసం ఫ్లాగ్షిప్ ప్రోగ్రాం ఉన్నందున బ్యాంక్ వాళ్ళు సహకరించాలని కలెక్టర్ కోరారు. వార్షిక ఋణ ప్రణాళికా 2025-26 గాను 4204.49 కోట్ల ఋణ లక్ష్యం తో ఏసీపి 2025-26 పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఇందులో రైతులకు పంట రుణాలు 2195.07, వ్యవసాయ ఇతర మౌలిక సదుపాయాలకి 1275.87, మొత్తంగా వ్యవసాయ రంగానికి 3470.93, స్వయం సహాయక సంఘాలకు సూక్ష్మ తరహా పరిశ్రమలకు 148, చిన్న తరహా పరిశ్రమలకు 162.30 అనగా మొత్తంగా ఎమ్మెస్ ఎం ఈ రంగానికి 310.30, ఇతర వ్యవసాయేతర రంగాలకు 52.24 ఋణాలు మంజూరు చేయాలని నిర్దేశించారు. అనగా మొత్తం ప్రదాన్యత రంగాలకు 3833.48 కోట్లు వరకు రుణాలు మంజూరు చేయాలని ఋణ ప్రణాళిక నిర్దేశించడం జరిగినది. ఈ సమావేశంలో ఆర్బిఐ నుండి ఏజీఎం శ్రావ్య , నాబార్డ్ నుండి డి డి ఎం షణ్ముఖ చారి , ఎస్బిఐ ఏజీఎం రామూర్తి , టి జి బి రీజనల్ మేనేజర్ సత్యనారాయణ , యు బి ఐ నుండి శ్రీనివాస మూర్తి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు మరియు జిల్లా అధికారులు పాల్గొని వివిద సమస్యలపై చర్చించి తగు నిర్ణయలు తీసుకున్నారని ఎల్ డి ఎం విజయ్ కుమార్ తెలిపారు .

# శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయ భూములకు పెరిగిన కౌలు

**నేలకొండపల్లి,మే 23,మన సాక్షి :**



శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంకు చెందిన భూములకు నిర్వహించిన కౌలు వేలం కు మంచి స్పందన వచ్చింది. గత ఏడాది కంటే ఆదాయం పెరిగింది. దేవాలయం ఈవో కె.శ్రీకాంత్ సమక్షంలో వేలం పాటను నిర్వహించారు. మొత్తం 11 విభాగాలకు చెందిన భూములకు వేలం పాటు నిర్వహించారు. వాటిలో 8 ప్రాంతాలకు చెందిన భూములకు వేలం పాట ను ఖరారు చేసుకున్నారు. గత ఏడాది రూ.7,91,500 కు వేలం పాట ను ఖరారు చేసుకున్నారు. కానీ ఈ వేలం పాటలో రూ.8,79,100 లకు కైవసం చేసుకున్నారు.అంటే గత ఏడాది కంటే ఈ ఏడాది రూ.87.600 అదనంగా వేలంలో పెరిగింది. మిగిలిన మూడు చోట్ల భూములకు ఈ నెల 28 న వేలం పాట నిర్వహించనున్నట్లు ఈవో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ కనమర్లపూడి రమేష్, సభ్యులు మోర మల్లయ్య, కైలాసపు త్రికోటేశ్వరీ, పి.సత్యం, సత్యనారాయణ, పూజారి తుపురాణి మధుసుధనాచార్యులు, నాచేపల్లి సోసైటీ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, కురాకుల నాగేశ్వరరావు, కైలాసపు వెంకటేశ్వర్లు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల ఎంపికలో అప్రమతంగా ఉండాలి

**నేలకొండపల్లి, మే 23,మన సాక్షి :**



విత్తనాల ఎంపికలో రైతులు అప్రమతంగా ఉండాలని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం. రాధ సూచించారు. మండల కేంద్రంలోని ఏవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు...వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలని అన్నారు. వ్యవసాయ శాఖ అనుమతి పొందిన అధికారిక డీలర్ల వద్ద నే కొనుగోలు చేయాలని కోరారు. కొనుగోలు సమయంలో బిల్లులు తప్పని సరిగా తీసుకోవాలని, బిల్లు పై డీలర్ల సంతకం ఉండాలని అన్నారు. బిల్లు ను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచాలని అవసరం అయినప్పుడు ఇది ఆధారంగా ఉపయోగపడుతుందని అన్నారు. స్థానిక పరిస్థితులకు అనుకూలమైన మంచి దిగుబడి ఇచ్చే మార్కెట్ లో పేరు పొందిన 'కంపెనీల విత్తనాలను మాత్రమే ఎంచుకోవాలని అన్నారు. లైసెన్స్ లేని వ్యాపారుల వద్ద నుంచి కొనుగోలు చేయవద్దని, గ్రామాలలో తిరుగుతూ విత్తనాలు విక్రయించే, బిల్లులు ఇవ్వని వ్యాపారులను చూసిన వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. గడ్డి మందు తట్టుకునే రకాలు అంటూ బీ.టీ.విత్తనాలు అమ్ముతున్న వారిని గుర్తించినప్పుడు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. భారత ప్రభుత్వం నుంచి అనుమతి లేని విత్తనాలు తయారీ, విక్రయమే కాకుండా కొనుగోలు చేసిన రైతు కూడ చట్ట పరంగా భాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఎవరైనా డబ్బు అడ్వాన్స్ గా తీసుకుంటూ విత్తనాలు విక్రయిస్తే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**నేలకొండపల్లి,మే 23,మన సాక్షి:**

ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని నేలకొండపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య డిమాండ్ చేశారు.మండలంలోని కొత్తకొత్తూరులో నూతనంగా నిర్మించనున్న పార్టీ గద్దె నిర్మాణ పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో అర్హత కలిగిన వారికి మాత్రమే ఇవ్వాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల లో అన్ని స్థానాలలో విజయం సాధించేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రైతులకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సోసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి, పార్టీ మండల కార్యదర్శి వెన్నబోయిన శ్రీనివాసరావు, నాయకులు ఆజయ్, కమదన ప్రవీణ్, మాదాసు ఆదాం, మధుసూధన్రావు, మస్తాన్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీలు,పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలి


**నేలకొండపల్లి,మే 23,మన సాక్షి:**



వేసవి సెలవులలోనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను నిర్వహించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ శిభిరం ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం విద్యా రంగం ను బలోపేతం -చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి 31 వరకు తలపెట్టిన బడిబాట కార్యక్రమంను విజయవంతం చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు చొరవ తీసుకోవాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులను వెంటనే -చెల్లించాలని కోరారు. ట్రెజరీ కార్యాలయాలలో బిల్లులు మూలుగుతున్నాయని అన్నారు. 2008 డీఎస్సీ కాంట్రాక్ ఉపాధ్యాయులకు తక్షణమే వేతనాలు చెల్లించాలని కోరారు. ప్రభ్వు పాఠశాలల నమోదు ను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బుర్రి వెంకన్న, జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, జిల్లా కార్యదర్శి సురేష్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు జ్యోతి, టి.గురవయ్య,కార్యదర్శులు డి.అరుణ,నాసరయ్య, శ్రీనివాస రావు, కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం ద్వారా అనేక మంది ఉపాధి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట టౌన్,మే 23,మన సాక్షి:**



రాజీవ్ యువ వికాసం ద్వారా అనేకమంది ఉపాధి పొందుతారని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శుక్రవారం రాజీవ్ వికాసం పథకం పర్చేజ్ కమిటీ ఫర్ అల్ కార్పొరేషన్స్,సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ హాజరు కాగా జిల్లా కలెక్టర్ జిల్లా పర్చేజ్ కమిటీ,డిస్కస్ డిపార్ట్మెంట్ వైస్,డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ పర్చేజ్ కమిటీ ఉంటుందని, అగ్రికల్చర్ హార్టికల్చర్, పశు సంవర్త శాఖ, ట్రాన్స్పోర్ట్, రిటైల్ షాప్ సర్వీసెస్,కమిటీ ఫర్ మనుఫాక్చరింగ్, ఫిషరీస్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కార్పొరేషన్ ఎస్టీ కార్పొరేషన్ తదితర శాఖలు కమిటీలో ఉన్నాయి అని తెలిపారు. రాజీవ్ యువికాసం దరఖాస్తుదారులకి ఫైనాన్షియల్ అసిస్టెంట్, గ్రౌండింగ్ తదితర వాటిపై సమావేశంలో సమీక్షా నిర్వహించారు.ఈ సమావేశంలో ఈ. డి. ఎస్. సి. కార్పొరేషన్ అబ్దుల్ ఖలీల్,యల్. డి. ఎం. విజయ్, జడ్. పి. సి. ఈ. ఓ. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం కావాలి

## బిజెపి సీనియర్ నేత

## నాగు రావు నామాజీ




**నారాయణపేట టౌన్,మే 23,మన సాక్షి:**

దేశం కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం కావా లన్నారు. దేశ రక్షణ ప్రథమ కర్తవ్యంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని బిజెపి సీనియర్ నాయకుడు నాగురావ్ నామాజీ అన్నారు. మనం సైతం దేశం కోసం సైనికులకు వందనం అనే ప్రత్యేక కార్యక్రమంతో నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం సాయంత్రం తిరంగా ర్యాలీని నిర్వహించారు. మెయిన్ చౌక్ నుంచి సత్యనారాయణ చౌరస్తా వరకు జాతీయ జెండాలు చేతబట్టి భారత్ మాతాకీ జై... వందేమాతరం అంటూ పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించారు. పహాల్గం ఉగ్రదాడిని ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సింధూర్ పేరుతో 9 ఉగ్ర స్థావరాలపై దాడులు చేసి భారతదేశ గొప్పతనాన్ని చాటి చెప్పిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశ రక్షణ ప్రథమ కర్తవ్యం ఇండియన్ ఆర్మీకి స్వేచ్ఛ హక్కులు కల్పించారని, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ అధికారిని నారీ మణుల ఆధ్వర్యంలో పాకిస్తాన్ లోని 13 ఎయిర్ బేస్ లను ధ్వంసం చేశారని అన్నారు. భారతదేశం వైపు కన్నెత్తి చూడాలంటేనే ఇతర దేశాలకు హడలెత్తించేలా చేశారన్నారు. పహల్గాం ఉగ్రవాదుల దాడుల్లో అమాయక యాత్రికులు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పటికైనా పిఓకే భారత్ కే చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రతన్ పాండు రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్, జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు పి. వినోద్, పార్టీ నాయకులు నందు నామాజీ, రఘురామయ్య గౌడ్, సత్య రఘుపాల్, లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్, మిర్చి వెంకటయ్య, డీలర్ అశోక్, చెన్నప్ప యాదవ్, వడ్ల శ్రావణ్ కుమార్, చిన్న రఘు, సులిగెం సురేష్, ఆంజనేయులు (ఆర్మీ) తదితరులు పాల్గొన్నారు.

# భారత్ మాతాకీ జై అంటూ తిరంగ ర్యాలీ



**చిన్నగూడూరు,మే 23,మన సాక్షి:**

చిన్నగూడూరు మండల కేంద్రంలోని గ్రామస్తులు యువకులు దాశరధి సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు జాతీయ జెండాలు చేతబట్టి భారత్ మాతాకీ జై వందేమాతరం అంటూర్యాలీ నిర్వహించారు. గ్రామస్తులు మాట్లాడుతూ పహాల్గం ఉగ్రదాడిని ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సింధూర్ పేరుతో తొమ్మిది ఉగ్ర స్థావరాలపై దాడులు చేసి భారతదేశ గొప్పతనాన్ని చాటి చెప్పిందన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ దేశ రక్షణ ప్రథమ కర్తవ్యం ఇండియన్ ఆర్మీకి స్వేచ్ఛ హక్కులు కల్పించారని, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ అధికారిని నారీ మణుల ఆధ్వర్యంలో పాకిస్తాన్ లోని 13 ఎయిర్ బేస్ లను ధ్వంసం చేశారని అన్నారు.భారతదేశం వైపు కన్నెత్తి చూడాలంటేనే ఇతర దేశాలకు హడలెత్తించేలా చేశారన్నారు. పహల్గాం ఉగ్రవాదుల దాడుల్లో అమాయక యాత్రికులు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు వేణు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్ గ్రామ యువకులు శ్రీకాంత్ శివయ్య ఏకాంత రామకృష్ణ జీవన్ నారాయణ పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట టౌన్,మే 23,మన సాక్షి:**



జిల్లా అభివృద్ధిలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ హాల్లో నారాయణపేట జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ దిశ సమావేశం ఈనెల 28న ఉన్నందున సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అందరూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత శాఖల వారు నోట్స్ స్కీమ్స్ పై రేపటి వరకు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ మొగులప్ప జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలి



**నారాయణపేట టౌన్,మే 23,మన సాక్షి:**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లు వెంటనే విడుదల చేయాలని రోజు కూలి 600 రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం డిమాండ్ చేశారు.శుక్రవారం నారాయణపేట మండల పరిధిలోని అప్పిరెడ్డిపల్లి గ్రామం శివారులోని ఉపాధి పని ప్రదేశాలను పరిశీలించి వారితో మాట్లాడారు.రోజుకు 140 నుండి 250 మధ్య నే కూలి పడుతున్నదని ఈ కూలితో తమ కుటుంబాలను పోషించుకోవడం కష్టతరమని కూలీలు ఆయనతో వాపోయారు. కొలతలకు సంబంధం లేకుండా ఉపాధి పనులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పథకంలో కీలకంగా ఉన్న క్షేత్ర సహాయకుల వేతనాలు గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామి పథకంలో పనిచేస్తున్న కూలీలకు ప్రమదం భీమ 10 లక్షలు కల్పించాలని ఉపాధి హామీ పథకంలో సంవత్సరంలో 200 పనీ దినాలను కల్పించాలని కోరారు.ఉపాధి హామి పథకం లో పనిచేస్తున్న కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 26న జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరహరి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్‌తో కార్పొరేటర్లు సమావేశం




**శేరిలింగంపల్లి,మే 23,మన సాక్షి:**

శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన కార్పొరేటర్ల సమీక్షా సమావేశంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోరడే ఐఏఎస్ కార్పొరేటర్లు మంజుల రెడ్డి , చందానగర్, వి సింధు ఆదర్శ రెడ్డి, భారతి నగర్ డివిజన్, మెట్టు కుమార్ యాదవ్ పటాన్చెరువు డివిజన్, వి గంగాధర్ రెడ్డి గచ్చిబౌలి డివిజన్, బి రాజ్ కుమార్ యూసఫ్ కూడా డివిజన్, దేదీప్య వెంగళరావు నగర్ జగదీశ్వర్ గౌడ్ , మాదాపూర్ డివిజన్, పుష్ప నగేష్ యాదవ్ రామచంద్రపురం డివిజన్ , అన్ని సర్కిల్ల ఉప కమిషనర్లు సూపర్ టెండింగ్ ఇంజనీర్, గేమ్స్ ఇన్స్పెక్టర్ మొదలైన అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోరడే ఐఏఎస్ మాట్లాడుతూ అన్ని విభాగల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, సమిష్టి కృషితో శేరిలింగంపల్లి నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి కి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై చర్చించారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇచారు, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని,నాలల విస్తరణ పనులను వేగవంతం చేయాలని , పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, వర్షాకాలం లోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, నాలల విస్తరణ పనులు వేగవంతం చేయాలని తెలియచేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోరడే తెలియజేశారు.

# గోల్కొండ శ్రీ జగదాంబిక ఆలయ చైర్మన్‌గా చంటి బాబు

## అట్టహాసంగా ప్రమాణస్వీకారం

**రాజేంద్రనగర్ మే 23, మన సాక్షి :**



చారిత్రాత్మక గోల్కొండ కోట శ్రీ జగదాంబ మహంకాళి (ఎల్లమ్మ తల్లి) అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ గా శుక్రవారం లంగర్ హౌస్ కు చెందిన కే. చంటిబాబు ప్రమాణ స్వీకారం చేశారు. కోటలోని శ్రీ జగదాంబ మహంకాళి (ఎల్లమ్మ తల్లి) అమ్మవారి ఆలయ నూతన కమిటీ ని దేవదాయ శాఖ ఈవో వసంత, సీఐ సురేఖ ఆధ్వర్యంలో ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఆలయ చైర్మన్ గా కే. చంటిబాబు. కమిటీ మెంబర్ లు సింగజోగి గిరి, నాగులపల్లి శ్రీకాంత్, దాసరి అనిత, సంతోష్ గౌడ్, ప్రదీప్, పూజారి సర్వేష్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కే. చంటిబాబు మాట్లాడుతూ.. చారిత్రాత్మకమైన గోల్కొండ కోట బోనాల జాతర అత్యంత వైభవంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ సహాయ, సహకారాలతో బోనాల జాతర ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకుందామని పిలుపునిచ్చారు. అమ్మవారికి సేవ చేసుకునే అదృష్టం రావడం సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈసారి వేడుకలను అంగరంగ వైభవంగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చంటిబాబు తో పాటు సభ్యులకు కార్వాన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఉస్మాన్ బిన్ హాజరే, పరమానందం, పసుపులేటి శ్రీనివాస్, శ్రీరాములు, ఆకుల చంద్రశేఖర్, సంతోష్ గౌడ్, దుర్గా ప్రసాద్, హేమలత, కూరాకుల కృష్ణ, శివశంకర్, సాయిబాబా, శ్రీకాంత్ చారి, సురేష్ చారి, దర్శన్ తదితరులు చైర్మన్ తో పాటు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నవ వధువుకు పుస్తె మట్టెలు అందజేత



**చేవెళ్ల,మే 23,మన సాక్షి:**

చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన అమృత యాదయ్యల కుమార్తె సోనీ వివాహం సందర్భంగా శుక్రవారం మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ తన సొంత ఖర్చులతో నవ వధువుకు పుస్తె, మెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు తన వంతుగా సహకారం అందిస్తున్నానని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 20 మంది వివాహాలకు పుస్తె మెట్టెలు అందించినట్లు తెలియజేశారు. పేదరికం నుండి నేను నేర్చుకున్న ప్రతిపాఠం నాలో మానవత్వాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. మనం ఎంత సంపాదిస్తే ఏముంది మన అనుకున్నవాళ్ళకి సాయం చేయలేనప్పుడు ఆ సంపాదన వ్యర్థం. మన మంచితనమే మనల్ని రక్షిస్తుందన్నారు. మాజీ సర్పంచ్ శ్రీనివాస్ దాతృత్వం గొప్పదని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్ జై సంవిధాన్ ప్రచార రథం ప్రారంభం

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**ఆమనగలు,మే 23,మన సాక్షి:**

ఆమనగల్లు పట్టణ కేంద్రంలో శుక్రవారం జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ ప్రచార రథాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పిబిసి నెంబర్ బాలాజీ సింగ్ టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ ఏఎంసీ చైర్మన్ యాట గీత ఏఎంసి వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డిలతో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణగాంధీజీ అంబేద్కర్ ఆశయాలను వారు రచించిన రాజ్యాంగాన్ని మనందరం కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఈ ప్రచార రథోత్సవంలో ఆమనగల్లు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మనయ్యా, మండల అధ్యక్షుడు జగన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాద నరసింహ, ఆమనగల్ మాజీ మండల అధ్యక్షుడు మండలి రాములు,ఏఎంసీ డైరెక్టర్లు వస్పూలా శ్రీశైలం, విజయ్,కృష్ణ నాయక్, ఖాదర్ ఖాద్రి,ఖాదర్,కరీం, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు నిర్దేశిత గడువులోగా మంజూరు చేయాలి: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట టౌన్,మే 23,మన సాక్షి:**




జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టి.జి. ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ విసి హాల్లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు. ఎస్సీ 9, ఎస్ టి 6, పీహెచ్సీ 1 లకు పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు డిఐపిసి కమిటీ లో ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం భరత్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్,ఏఈ వెంకట కృష్ణారెడ్డి, లేబర్ శాఖ తరపున తిలక్, డి ఎఫ్ ఓ సురేష్ రెడ్డి, అసిస్టెంట్ హైడ్రాలజిస్ట్ నరేష్, ఈ ఈ సురేష్ బాబు, యన్.యోగేంధర్ ఫ్యాక్టరీస్, కిరణ్ కుమార్, రోహిన్, సయ్యద్ జహీర్, సబ్ రిజిస్టర్ రామ్ జి, ఆర్టీవో మేఘ గాంధీ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకరి నేత్ర దానం మరో ఇద్దరికీ దృష్టి భాగ్యం

**ఆమనగల్లు,మే 23,మన సాక్షి:**



లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ జిల్లా చెర్మన్ లయన్ అర్థం మనోహర్ సూచన మేరకు శ్రీమతి వై మాధవవి కళ్ళను ఎల్ వి ప్రసాద్ ఆసుపత్రికి అందజేసి నట్లు పిఆర్ఓ పాషా జిల్లా చెర్మన్ అర్థం మనోహర్లు తెలిపారు. శ్రీమతి మాధవి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఒకరు అమెరికాలో ఒకరు లండన్ లో ఉన్నారు. కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు ఎల్ వి ప్రసాద్ ఆసుపత్రికి అందజేసినట్లు అర్థం మనోహర్ తెలిపారు. ప్రతి ఒక్కరు నేత్రదానం చేయాలని ఒకరి నేత్రదానం మరో ఇద్దరికీ దృష్టి భాగ్యం కల్పిస్తుందని మనోహర్ చెప్పారు. నేత్రదానం చేసిన శ్రీమతి మాధావి కుటుంబానికి లయన్స్ క్లబ్ సభ్యులు ప్రగాఢ సంతాపం తెలిపినట్లు అర్థం మనోహర్,పిఆర్ ఓ పాషా,తెలిపారు.

# నిరు పేదలకు అండగా ఇందిరమ్మ ఇండ్లు



**ఆమనగల్లు,మే 23,మన సాక్షి:**

నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరు పేదలకు అభయ హస్తం ఇందిరమ్మ పథకం నాడు వైయస్సార్ నేడు రేవంత్ రెడ్డి పేదల సొంతింటి కలలను నిజం చేస్తున్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీలోని 10వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన లబ్ధి దారులకు సంబంధిత మంజూరు పత్రాలను లబ్ధిదారులు లకు అందజేశారు. నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ఉంటుందని ఆర్థిక స్థోమత లేక నిరుపేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ ల అమలులో భాగంగా ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి రాష్ట్రంలో ఇండ్లు లేని నిరుపేదల అందరికీ ఈ పథకం ప్రజా ప్రభుత్వంలో నమోదు చేసుకున్న అర్హు లందరికీ దశల వారీగా వారి సొంతింటి కలను నెరవేర్చుతుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్,వర్డ్ శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ అధ్యక్షులు నేనావత్ సురేష్ నాయక్,రవి నాయక్ పర్వతాలు, వెంకటేశ్వర రెడ్డి,తెరమల్లేష్, సబావత్ బాలు మురళి,దావీద్, లక్ష్మీరెడ్డి,లు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయ నిర్మాణానికి విరాళం

**చేవెళ్ల,మే 23,మన సాక్షి:**



చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయం ధ్వజస్తంభం కోసం హైదరాబాద్ మణికొండ కు చెందిన మోరంపూడి శ్రీధర్, పద్మజ దంపతులు ఆలయ నిర్మాణంలో తన వంతు సహకారంగా రూ.2 లక్షల 90 వేలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు శుక్రవారం అందజేశారు. అనంతరం దాతలకు సత్తయ్య గౌడ్ ఆలయ కమిటీ తరపున శాలువాతో సత్కరించారు. దాత మోరంపూడి శ్రీధర్ మాట్లాడుతూ గ్రామంలో హనుమాన్ దేవాలయం నిర్మించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మనం చేపట్టే ప్రతి పనిలో హనుమాన్ నామం స్మరిస్తే ఆ పని తక్షణమే నెరవేరుతుందని అన్నారు. గ్రామాలలో ఉన్నటువంటి భక్తులు ఎవరైనా హనుమాన్ దేవాలయానికి వెళితే ఆ శక్తి ప్రభావం మనపై ఎంతగానో ఉంటుంది. దేశభక్తితో పాటు దైవ చింతన ప్రతి ఒక్కరికి ఉండాలన్నారు. ఈ హనుమాన్ దేవాలయానికి నా వంతు సహకారాన్ని అందించినందుకు నాకు ఎంతగానో సంతోషంగా ఉందని మోరంపూడి శ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనూష సత్తయ్యగౌడ్, రాములు గౌడ్, చంద్రయ్యగౌడ్, గొంగుపల్లి వెంకటయ్య, కావలి నారాయణ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ నిర్వహణ,పోలీసుల పనితీరు పరిశీలన

## అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద రావు




**నేలకొండపల్లి, మే 23,మన సాక్షి:**

స్థానిక నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు సందర్శించారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఆయన స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, విచారణలో వున్న కేసులు, చార్జిషీట్, 5 స్ అమలు, హెచ్ ఆర్ ఎం ఎస్ , సీసిటివి, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. .స్టేషన్ హౌస్ మేనేజ్మెంట్, పోలీస్ స్టేషన్ సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు, పోలీస్ స్టేషన్ అవరణలో వున్న కేసులకు సంబంధించిన వాహనాలు పరిశీలించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు. పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు.

# అర్హులకే మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు అందించాలి

**దోమకొండ,మే 23, మన సాక్షి:**



నిరుపేదల సంక్షేమానికి, రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. దోమకొండ మండల కేంద్రంలోని ,మండల పరిషత్ కార్యాలయంలో ఇంది రమ్మ నమూనా ఇంటి నిర్మాణం పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు శుక్రవారం పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇండ్లను అర్హులకే అందే విధంగా, ఇందిరమ్మ కమిటీ సభ్యులు , అధికారులు కృషి చేయాలని కోరారు. నిరుపేదలను ఆదుకోవడానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కోసం అందజేస్తుందని ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, నాయకులు నల్లపు శ్రీనివాస్ , అబ్రబోయిన స్వామి, సీతారాం మధు, పోగుల నర్సింలు, ఆశబోయిన శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గలమ్మ ఆలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

**రామసముద్రం,మే 23, మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో వెలిసిన మారేమ్మ ఆలయంలో శుక్రవారం ఆలయం ముఖ ద్వారం దగ్గర మామిడి, వేపాకుతో తోరణాలు కట్టి ఆలయ శుద్ధి చేసి మారేమ్మ కి పలురకాల పుష్పాలు, వేపాకుతో అలంకరణ చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అర్చన లు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు . అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి అమ్మ వారికి పొంగల్ నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. పూజారి కృపాకర భక్తులకు అమ్మ వారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. రాత్రి అమ్మ వారి ఆలయంలో భక్తులు భజన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల కేంద్రంలోని బిసి కాలనీ నందు వెలిసిన దుర్గలమ్మ ఆలయంలో అమ్మ వారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. భక్తులకు ఆలయ పూజారి అమ్మవారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# సూర్యాపేటలో వైద్య రంగంలో ప్రక్షాళన జరగాలి

## నకిలీ డాక్టర్ లపై చర్యలు తీసుకోవాలి



**సూర్యాపేట,మే 23,మన సాక్షి:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో వైద్య రంగంలో ప్రక్షాళన జరగాలని, నకిలీ డాక్టర్ లపై చర్యలు తీసుకోవాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలో సూర్యాపేట వైద్య రంగానికి ఏ రోగం వచ్చింది అనే అంశం పైన చర్చా వేదిక జయశంకర్ మానవ వనరుల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు,ఐఎంఏ సభ్యులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు, ప్రజా సంఘాలు పాల్గొని మాట్లాడారు.పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులు, ఆపిల్ స్కానింగ్ సెంటర్ ల పై తనిఖీలు నిర్వహించడంతో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయని అన్నారు.పేద అమాయక ప్రజలే లక్ష్యం గా నకిలీ డాక్టర్ లు, అర్హత లేని రేడియాలజిస్ట్ లతో స్కానింగ్ సెంటర్ లు నిర్వహించడం ఈ తతంగం అంతా ఆలస్యంగా వెలుగు లోకి రావడం నకిలీ డాక్టర్ లతో నిర్వహిస్తున్న ఆస్పత్రులను, ఆపిల్ స్కానింగ్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీజ్ చేయడం ప్రజల చైతన్యం ఫలితమే నని అభిప్రాయ పడ్డారు.ఇప్పటి వరకు అనుమతులు లేకుండా, రిజిస్ట్రేషన్ లేకుండా పలు ఆస్పత్రులను మెడికల్ మాఫియా డబ్బులు సంపాదనే ధ్యేయంగా నిర్వహిస్తూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడారని ఇక వారి ఆటలు సాగవని తెలిపారు.తెలంగాణ మెడికల్ కౌన్సిల్,ఐఎంఏ అనుమతి లేకుండా నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జర్నలిస్ట్ లు,ప్రజా సంఘాలు, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు,ఏఎంఏ పోరాటం, నకిలీ ల ఉదంతం బాగోతాలను బహిర్గతం చేయడం తోనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పై బదిలీ వేటు పడటం హర్షణీయమని చెప్పారు.

పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తు నకిలీ డాక్టర్ లతో ప్రైవేట్ ఆస్పత్రులను నిర్వహిస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇక నుంచి నకిలీ డాక్టర్ ల బెడద లేకుండా పేద ప్రజలకు అన్యాయం జరగకుండా ప్రజా చైతన్యం దిశగా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఇదే విధానాన్ని కొనసాగించాలని పలువురు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జయశంకర్ మానవ వనరుల అభివృద్ధి వేదిక సూర్యాపేట ప్రతినిధులు కుంట్ల ధర్మార్జున్,తండు నాగరాజు, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ రాజీవ్, ఐఎంఏ అధ్యక్షులు ఆనంద్ దాండ్గే, సీనియర్ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, సైకియాట్రిస్ట్ వైద్యులు డాక్టర్ శిరీష, కార్యదర్శి రమేష్ నాయక్, జర్నలిస్ట్ సంఘాల నాయకులు ఐతబోయిన రాంబాబు,బంటు కృష్ణ, రాపర్తి మహేష్, ఉయ్యాల నరసయ్య, మల్లికార్జున్, దుర్గం, బాలు, తండు వెంకటేష్ గౌడ్, రెడ్డి బిక్షం రూథర్, మామిడి శంకర్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మ గాని వినయ్, సూర్యాపేట పూర్వ మిత్ర మండలి అధ్యక్షులు బయ్య మల్లికార్జున్, సిపిఎం న్యూడెమోక్రసీ జిల్లా అధ్యక్షులు మందారి డేవిడ్ కుమార్, డిటిఎఫ్ జిల్లా నాయకులు రేపాక లింగయ్య, ప్రజా సంఘాల నాయకులు నవిలే ఉపేందర్, ముద్ద బిక్షపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**ఆమనగల్లు,మే 23 మన సాక్షి:**



ఖానాపూర్ లో రూ.8 కోట్లతో నిర్మించే విద్యుత్ సబ్స్టేషన్ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క విచ్చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని మానస గార్డెన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ సుమారు 52 ఎకరాల్లో రూ. 200 కోట్లతో నిర్మించే ఇంటి గ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి భూమి పూజ చేపట్ట నునట్లు పేర్కొన్నారు.ఈ మహత్తర కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు మహిళలు యువత పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనే విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు.రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నియోజక వర్గం సమస్యలపై చర్చించి నట్లు ప్రాంత అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. నియోజక వర్గ అభివృద్ధికి పాత కొత్త కాంగ్రెస్ నాయకులంతా కలిసి రావాలని పాత కాంగ్రెస్ కొత్త కాంగ్రెస్ నాయకుల మధ్య ఎలాంటి విభేదాలు లేవని అందరము పార్టీ పటిష్టతకు సంక్షేమ పథకాల అమలుకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నా మని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ కమిటీ సభ్యులు బాలాజీ సింగ్,పీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గీత,మార్కెట్ కమిటీ సభ్యులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ, మండల అధ్యక్షులు జగన్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అప్పం శ్రీనివాసులు,కృష్ణ నాయక్,బిచ్య నాయక్, ప్రభాకర్ రెడ్డి,నారాయణ, అజీజ్,కృష్ణ,మెకానిక్ బాబా, ఖాదర్,కరీం,లు,పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ చరిత్ర పుస్తకావిష్కరణ



**సూర్యాపేట రూరల్,మే 23,మన సాక్షి:**

మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు శుక్రవారం సందర్భంగా స్వామి వారిని అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు విశేషంగా అలంకరించారు.శుక్రవారం కావటంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. అర్చకుడు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం స్వామి వారికి పుష్పాలంకరణ సేవ ఉంటుందని భక్తులు ఈ సేవలో పాల్గొని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారికి కృపకు పాత్రులు కాగలరు అని తెలిపారు. అనంతరం దేవాలయ నిర్మాణ ధర్మకర్త మండలి ఆధ్వర్యంలో ఉమ్మెంతల చక్రపాణి వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఆయన విగ్రహానికి నివాళు లర్పించి తదుపరి చకిలం సుదర్శన్ రావు సేకరించి రచించిన చెన్నకేశవ స్వామి ఆలయ చరిత్ర (త్రిమూర్తి నివాస క్షేత్రం పిల్లలమర్రి) పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉమ్మెత్తల ఆహ్లాద రావు, హరి ప్రసాద్, జగన్నాధ రావు, వరప్రసాదరావు ,చక్రధర్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ గూకంటి రాజాబాబు రెడ్డి కమిటీ సభ్యులు కందకట్ల రాంబాబు, మల్లికార్జున్ ,శంకర్,గ్రామస్తులు రాపర్తి మహేష్ ,సోమగాని లింగస్వామి ,చెరుకుపల్లి శ్రీనివాస్ , గడ్డం వెంకటేశ్వర్లు, సైదులు , తూటిపల్లి సత్తయ్య ,అంక బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు కాపాడే బాధ్యత మహిళా సంఘాల సభ్యులదే



**సూర్యాపేట,మే 23,మన సాక్షి:**

చెరువుల ప్రాంతాలలో మొక్కలు పెంచి వాటిని పరిరక్షణ చేయు పనులను ప్రభుత్వం స్వయం సహాయక మహిళ సంఘాలకు అప్పగిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నల్లచెరువు వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం అమృత్ 2.0 లో భాగంగా ఉమెన్ ఫర్ ట్రీ ప్రోగ్రాం కార్యక్రమంలో మొక్కలు పెట్టె ప్రాంతాన్ని మహిళా సంఘము సభ్యులకు చూపించి మార్కింగ్ ఇవ్వడం జరిగింది.అనంతరం పట్టణంలో గల నర్సరీని సభ్యులకు చూపించి మొక్కలు ఎలా పెట్టాలో వాటిని ఏ విధంగా కాపాడాలో వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇఇ యమ్.కిరణ్, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,టీఓ రాజారెడ్డి ,మెప్మా టీఎంసీ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ శిరీష హాస్పిటల్‌పై మెజిస్టేరియల్ విచారణ

**మిర్యాలగూడ, మే 23 మన సాక్షి :**



కాన్పు కోసం ఆస్పత్రికి వచ్చిన దామరచర్ల మండలం, జైత్రం తండాకు చెందిన అడావత్ రాజేశ్వరికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యం సరిగా లేనప్పటికీ సకాలంలో ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం లో నిర్లక్ష్యం వహించి రాజేశ్వరి మృతికి కారణమైన మిర్యాలగూడ శిరీష ఆస్పత్రి పై మెజిస్టీరియల్ విచారణతో పాటు, శాఖా పరమైన విచారణకు ఆదేశిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.

2024 డిసెంబర్‌లో మృతురాలు రాజేశ్వరి కాన్పు కోసం మిర్యాలగూడలోని శిరీష ఆస్పత్రికి వెళ్లగా, అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ శిరీష చివరి క్షణం వరకు ఆసుపత్రిలో ఉంచుకొని అనంతరం నల్గొండ లోని ప్రభుత్వ ప్రధానాస్పత్రికి పంపించారు. డిసెంబర్ 28 న నల్గొండ ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో ప్రసవానంతరం రాజేశ్వరి మృతి చెందిన విషయం తెలిసిందే. రాజేశ్వరి మృతి చెందిన సంఘటనలో నిర్లక్ష్యం వహించిన మిర్యాలగూడ శిరీష ఆస్పత్రి పై మెజిస్టేబుల్ విచారణకు ఆదేశిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయాదిత్య భవన్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో మాతృ మరణాలపై నిర్వహించిన సమీక్ష సందర్భంగా ఈ కేసు విచారణకు రాగా వైద్యాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇలాంటి సంఘటనలు జిల్లాలో పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేషెంట్ల అవగాహన లోపం, నిర్లక్ష్యం, తదితర కారణాలవల్ల మాతృ మరణాలు సంభవించకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడి కార్యకర్తలు మొదలుకొని, ఆశ ,ఏఎన్ఎం, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది గ్రామాలలోని గర్భిణీ స్త్రీలు, గర్భిణీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రసవం సమయంలో చేయించుకునే పరీక్షలు, తదితర అన్ని అంశాల పట్ల వారికి అవగాహన కల్పించాలని అన్నారు. మహిళలు గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవమయ్యే వరకు నిరంతరం

ఏ ఎన్ సి చెకప్ తో పాటు, ఈడిడీ ప్రకారం సుఖప్రసవం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఈ మధ్యలో ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తిన్నట్లయితే తక్షణమే చికిత్స అందించాలని, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం స్థాయిలో సాధ్యం కానట్లయితే ఏరియా ఆసుపత్రులకు రిఫర్ చేయాలని అన్నారు. ప్రభుత్వ వైద్యులు రోగులను ప్రైవేట్ ఆస్పత్రులకు రిఫర్ చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, తదితర కారణాలవల్ల ప్రసవమైన తర్వాత మహిళలు మరణిస్తున్నారని, మరికొన్ని కేసుల్లో సరైన చికిత్సలు తీసుకోకపోవడం, పౌష్టికాహార లోపం వల్ల మరణాలు సంభవిస్తున్నాయని, ఈ అంశాల పట్ల ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాలలోని ప్రజలు, గర్భిణీ స్త్రీలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, ఇందుకుగాను ఆశ, అంగన్వాడి, ఏఎన్ఎంలు ఇళ్లిళ్ళు తిరిగి వారికి అవగాహన కల్పించాలన్నారు. మాతృ మరణాలను నివారించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు ఐసిడిఎస్, రెవెన్యూ ,పంచాయతీరాజ్ తదితర అన్ని శాఖలు తోడుగా నిలవడంతో పాటు, అవసరమైన అన్ని రకాల సహకారాలు అందిస్తామని తెలిపారు. గ్రామాలలో ఎవరైనా ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్ముతున్నట్లు తమ దృష్టికి వస్తే అలాంటి వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ , డి సి హెచ్ ఎస్ మాతృనాయక్, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ అరుణ కుమారి , జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డిప్యూటీ డిఎంహెచ్వోలు, వైద్యాధికారులు, ఎం సి హెచ్ సూపర్వైజర్లు, సిడిపివోలు, ఆశ కార్యకర్తలు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలి

**సూర్యాపేట,మే 23,మన సాక్షి:**

చత్తీస్ గడ్ లో కేంద్ర బలగాలు చేపట్టిన నరమేధాన్ని తక్షణమే ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. చత్తీస్ఘడ్‌లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో సహా 27మందిని ఎన్‌కౌంటర్ చేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. చర్చలకు తాము సిద్ధమేనని మావోయిస్టులు పదేపదే చేసిన విజ్ఞప్తులను కేంద్ర ప్రభుత్వం, చత్తీస్ఘడ్ రాష్ట్ర ప్రభుత్వాలు పెడచెవిన పెట్టి అమానవీయంగా మావోయిస్టులను తుడిచిపెట్టే విధానాన్ని అనుసరిస్తున్నాయని విమర్శించారు. పైగా ప్రధాని, హోంమంత్రి ప్రకటనలు ఎన్‌కౌంటర్‌పై హర్షం వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు.అనేక రాజకీయ పార్టీలు, సంఘాలు, సంస్థలు మావోయిస్టులతో చర్చలు జరిపే విషయాన్ని పరిశీలించాలని పలు విజ్ఞప్తులు చేశాయన్నారు. మావోయిస్టు రాజకీయలతో భిన్నాభిప్రాయం ఉన్నప్పటికీ వారితో వెంటనే చర్చలు జరపాలని, పారామిలటరీ దాడులను ఆపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. చత్తీస్ గడ్ లో జరిగిన ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు సెట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని కోరారు. మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలన్నారు. అటవీ సంపద, ఖనిజాలు, వనరులు, భూమిని అంబానీ, హదాని వంటి కార్పోరేట్ సంస్థల అధిపతులకు అప్పగించడం కోసమే ఆపరేషన్ చేపట్టిందని విమర్శించారు. శాంతి భద్రతల సమస్యగా సృష్టించి బూటకపు ఎన్కౌంటర్ లు చేస్తున్నారని అన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృత సమస్యగా పరిగణించి చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించారు. శాంతి భద్రతల సమస్యగా చూడడం సరైనది కాదన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



**మిర్యాలగూడ ,మే 23, మన సాక్షి :**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలో అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను రూరల్ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. మండలంలోని తక్కెళ్ళపాడు, కాల్వపల్లి గ్రామ శివారులో పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా రెండు ట్రాక్టర్లలో అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్నారు. పోలీసులు ఇసుక ట్రాక్టర్లను ఆపడంతో డ్రైవర్లు ట్రాక్టర్లు వదిలేసి పారిపోయారు. కాగా రెండు ఇసుక ట్రాక్టర్ల యజమానులు తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన చౌగాని దశరథ, కాల్వపల్లి గ్రామానికి చెందిన గోవిందు శ్రీనివాసులు పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# చెంబకూరు సచివాలయం తనిఖీ చేసిన ఎంపీడీవో

**రామసముద్రం,మే 23,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా మండలం మేజర్ పంచాయతీ చెంబకూరు గ్రామంలో ఉన్న సచివాలయాన్ని శుక్రవారం ఎంపీడీవో భాను ప్రసాద్ తనిఖీ చేశారు.సచివాలయం సిబ్బంది సమయానికి విధులకు హాజరుకావాలని, సచివాలయంలో ఆధార్ సేవలు పెంచాలని, పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ సకాలంలో పరిష్కరించాలని, సచివాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, మనమిత్ర వాట్సాప్ సేవలు ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు. ఇందులో భాగంగా గజ్జలవారి పల్లె ఎస్ డబ్ల్యూ పీసీ షెడ్డును పరిశీలించారు . తడి చెత్త పొడి చెత్తను వేరు చేయాలని సూచించారు.అలాగే పలు సచివాలయాల్లో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బందితో యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భానుప్రసాద్, డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్,ఎంపిటీసీ విశ్వ నాథ్ రెడ్డి,పంచాయతీ సెక్రటరీ రెడ్డిశేఖర్, కాప్పల్లె సెక్రటరీ బాబామస్తాన్ సచివాలయ సిబ్బంది గ్రీన్ అంబాసిడర్ లు పాల్గొన్నారు.

# సూర్యాపేట డిఎంహెచ్ వో ను భాధ్యతల నుండి తప్పించిన ప్రభుత్వం

**సూర్యాపేట, మే 23 మన సాక్షి :**

సూర్యాపేట జిల్లా లో వైద్య ఆరోగ్య శాఖ పరిస్థితి నానాటికి దారుణంగా తయారు కావడంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డిఎంహెచ్ వొ డాక్టర్ కోట చలం ను డిఎంహెచ్ వొ సూర్యాపేట భాధ్యతల నుండి తప్పించారు.. ఆయన స్థానంలో ఎల్ బి నగర్ డిఎంహెచ్ వొ డాక్టర్ చంద్రశేఖర్ ను సూర్యాపేట జిల్లా కు ఇంఛార్జ్ డిఎంహెచ్ వొ గా నియమించినట్లు వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు

# మిర్యాలగూడలో ఉమెన్స్ ఫర్ ట్రీ




**మిర్యాలగూడ ,మే 23, మన సాక్షి :**

మిర్యాలగూడ మున్సిపాలిటీలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పరిచిన అమృత్ 2.0 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హౌసింగ్ బోర్డ్ కాలనీ లో ఉన్న చెరువు దగ్గరఉమెన్స్ ఫర్ ట్రీ అనే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. అందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఎండి యూసఫ్ మాట్లాడుతూ చెరువు సంఘ సభ్యులచే మొక్కలు నాటడం, వాటి సంరక్షణ ఆవశ్యత విధానం గురించి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటరమణ, మెప్మా టిఎంసి బక్కయ్య, సిఓ లు, ఆర్పీలు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపాలి

**సూర్యాపేట,మే 23,మన సాక్షి:**



ఆపరేషన్ కగారు పేరుతో భద్రతా బలగాలు చేస్తున్న టువంటి మారణ హోమాన్ని తక్షణమే నిలిపివేయాలని ఓయూ జేఏసీ చైర్మన్, కోదాడ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సోంపంగి అఖిల్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పాత్రికేయుల తో మాట్లాడుతూ నక్సలైట్లు కూడా మన దేశ పౌరులేనని, తల్లి తన బిడ్డలను తనే చంపుకున్నట్లు ఆపరేషన్ కర్ర గుట్టల పేరుతో తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘన కు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతుందని, ఆపరేషన్ కర్రిగుట్టలను తక్షణమే విరమించుకుని నక్సలైట్లతో శాంతి చర్చలు జరపాలని కోరారు.

# ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులను ప్రోత్సహించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్లగొండ,మే 23 ,మన సాక్షి:**

ప్రత్యామ్నాయ పంటల సాగు, ప్రకృతి వ్యవసాయం పట్ల జిల్లా రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలే కాకుండా , కూరగాయలు, పండ్ల తోటలు, , వాణిజ్య పంటలు సాగు చేయడం,ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు.

శుక్రవారం ఉదయాదిత్య భవన్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, వ్యవసాయ అధికారులతో రానున్న వానకాలం వ్యవసాయ సాగు సంసిద్ధత పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు క్రమం తప్పకుండా పండించే వరి ,పత్తి వంటి పంటల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రత్యేకించి వరిలో శ్రమ ఎక్కువ, ఆదాయం తక్కువగా ఉండడం, పంట అమ్మకంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం, అకాల వర్షాల వంటి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని జిల్లా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్ళించాలని, ముఖ్యంగా కంది, కూరగాయలు, పండ్ల తోటలు, అధిక ఆదాయం ఇచ్చే వాణిజ్య పంటలవైపు వారిని మళ్లించాలని తెలిపారు. వీటితో పాటు, ప్రకృతి వ్యవసాయం పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించేలా రైతులకు అవగాహన కల్పించాలని, రైతు ఉత్పత్తి సంస్థల ఏర్పాటు, మరింతమంది అభ్యుదయ రైతుల ను తయారు చేయడం పై దృష్టి సాధించాలని కోరారు .ఉద్యాన పంటలు, నూతన వంగడాల సాగుకు సంబంధించి ప్రతి 2 మండలాలను కలిపి ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి మార్కెటింగ్ కు ప్రోత్సాహం కల్పించేలా నెలలోపు ప్రతిపాదనలు సమర్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు .ఉద్యాన పంటల సాగు, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ప్రభుత్వం తరఫున సబ్సిడీ, డ్రిప్ వంటి సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలు ,ఉద్యాన పంటలు, కూరగాయల పంటల సాగు, అధిక దిగుబడులు సాధించే అంశాలపై వచ్చేవారం అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు.వ్యవసాయ రంగంలో అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు,ప్రభుత్వం సమగ్రమైన ఆలోచనతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని మాజీ శాసనసభ్యులు, కట్టంగూరు రైతు ఉత్పాదక సంస్థ వ్యవస్థాపకులు నంద్యాల నరసింహారెడ్డి అన్నారు. వివిధ రకాల పంటల సాగు, ప్రకృతి వ్యవసాయంలో అద్భుతాలు సాధిస్తున్న అభ్యుదయ రైతులు మరి కొంతమంది అభ్యుదయ రైతులను తయారు చేయాలని, రైతులలో వ్యాపార దృక్పథం పెరగాల్సిన అవసరం ఉందని, రైతులు పండించిన పంటలకు పటిష్ట మార్కెట్ వ్యవస్థ ఉండాలని, మధ్యదళారీ వ్యవస్థ తగ్గాలని అన్నారు. వ్యవసాయంలో ఉత్పాదకత పెరిగి పెట్టుబడి తగ్గేలా చూడాలన్నారు.

ప్రతి పంటకు పటిష్టమైన మార్కెట్ వ్యవస్థను ఏర్పాటు చేయటమే కాకుండా, సూక్ష్మ పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం వల్ల రైతులు పండించిన పంటలకు విలువ ఆధారిత సౌకర్యం కలుగుతుందన్నారు. జిల్లాలో గడచిన 10 సంవత్సరాలలో నీటిపారుదల సౌకర్యాలు పెరిగినందున రైతులు వరి వైపు కాకుండా ఇతర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కోరారు.మందులు, స్ప్రేయర్లు, ట్రాక్టర్లు అన్ని ఏర్పాటు చేసుకుని గోదాం కూడా కట్టించుకుని రైతుకు అన్ని సులభంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు నవీన్ రెడ్డి తెలిపారు.కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, అభ్యుదయ రైతులు కోట్టం సత్తిరెడ్డి , శ్రీనివాసరావు, మందడి గోపాల్ రెడ్డి ,పల్లె జగన్, కనగల్ రాంరెడ్డి, బొడ్డుపల్లి ఈదయ్య, పెద్దఊర పాత ఎల్లయ్య, ఐలాపురం వెంకన్న తదితరులు నూతన పద్ధతిలో పండిస్తున్న ఉద్యాన, కూరగాయల సాగు, పామాయిల్ తోటల పెంపకం, ప్రకృతి వ్యవసాయం, లాభాలు, దిగుబడులు తదితర అంశాలపై వివరించారుజిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డి, తదితరులు ఈ సదస్సుకు హాజరయ్యారు. కూరగాయల సాగు సాగు, పామాయిల్ పై రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన కరపత్రాన్ని, బుక్ లెట్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు .

# నకిలీ విత్తనాలు అమ్మితే పి.డి యాక్ట్ తప్పదు

## జిల్లా ఎస్పీ కె.నరసింహ

**సూర్యాపేట,మే 23,మన సాక్షి:**



నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోవద్దని,అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సంభందిత అధికారులు అందరూ సమన్వయంగా పని చేసి రైతులకు నకిలీ వితనాలు సరఫరా జరగకుండా చూడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాల నిర్మూలనకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందాన్నారు.ఆరుగాలం కష్టపడే రైతు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా విత్తన సంస్థలు, డీలర్లు, వ్యాపారులపై పై ఉన్నదని, విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని కోరారు. రైతులకు, వ్యవసాయానికి నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని పీడీ యాక్ట్,షీట్స్ నమోదు చేస్తాం అని హెచ్చరించారు. సూర్యాపేట జిల్లా ఆంధ్రా ప్రాంతానికి ముఖ్య సరిహద్దుగా ఉన్నది కావున ఇక్కడ నకిలీ విత్తనాలు ఎక్కువగా సరఫరా అయ్యే అవకాశం ఉన్నదని , ముందస్తు తనిఖీలు, రైతులకు అవగాహన కల్పించడం, డీలర్స్ కు అవగాహన కల్పించడం, సరిహద్దు లలో పటిష్టమైన నిఘా తో నకిలీ విత్తనాలు నివారించాలి అని ఎస్పీ అన్నారు. రైతులతో సమావేశాలు నిర్వహించి చైతన్య పరచాలని , గతంలో నకిలీ విత్తనాలు అమ్మిన వారి పైన ప్రత్యేక నిఘా ఉంచాలని కోరారు.ఎక్కువ మొత్తంలో విత్తనాలు కొనుగోలు చేసే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు.నకిలీ విత్తనాల గురించి, అనుమానిత బ్రోకర్లు, గురించి పోలీసు వారికి, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యం

## కోటి 76 లక్షల 32 వేల విలువగల చెక్కుల పంపిణీ

## ఎమ్మెల్యే బాలునాయక్



**దేవరకొండ,మే 23,మన సాక్షి:**

దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం నుంచి మంజూరు అయిన 271మంది లబ్ధిదారులకు కోటి 76 లక్షల 32వేల రూపాయల విలువగల సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తోంది అని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి లాంటి పథకాలు ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు భరోసా ఇస్తున్నాయి అని పేర్కొన్నారు. దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి అర్హత లబ్ధిదారునికి ఈ పథకాల ద్వారా లాభాలు చేరేలా నిత్యం కృషి చేసి,ప్రజల సంతోషమే నా ప్రోత్సాహం, అని తెలిపారు. ప్రతి సెంటు భూమికి సాగు నీరు అందిస్తాము అన్నారు. ఎమ్మెల్యే బాలు నాయక్ చివరి రక్తపు బొట్టు ఉన్నంత వరకు ప్రజాసేవే లక్ష్యంగా పని చేస్తా అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా ఆనందం ఉండాలి అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేదవాడికి ఎలాంటి ఆపద రానివ్వం అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శ్రీరామన్న కళ్యాణ కిట్టు పంపిణీ



**వేములపల్లి,మే 23,మన సాక్షి:**

మండలంలోని రావులపెంట గ్రామానికి ఇంద్రపల్లి సైదులు-రేణుక దంపతుల కుమార్తె శ్రీవిజిత వివాహానికి శుక్రవారం శ్రీరామన్న కళ్యాణ కానుకను బిఆర్ఎస్ మాజీ ఎంపిటిసి నంద్యాల శ్రీరామ్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలోని వివాహం చేసుకుంటున్న ప్రతి మహిళా యువతకి శ్రీరామన్న కళ్యాణ కానుకను అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సందనబోయిన చంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ తరి సైదులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తరికొప్పుల వెంకటేశ్వర్లు, జిన్న శ్రీనివాస్ రెడ్డి, అశోక్, శీలం జగన్, గోవర్ధన్,సైదులు, జిన్నా శివారెడ్డి, ఇంద్రపల్లి సతీష్, శ్రీరాములు, తరి చిన్న సైదులు, బయ్య వీరయ్య, చీమల మహేష్, పందు, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ రంగం వృత్తికాదు..బాధ్యత..

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ,మే 23,మన సాక్షి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఐదు రోజుల ఐక్య ఉపాధ్యాయుల వృత్యాంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దేవరకొండ నియోజక వర్గంలోని దేవరకొండ, చందంపేట,కొండ మల్లేపల్లి, నేరేడుగొమ్ము మండలాల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ... దేవరకొండ నియోజకవర్గంలో పాఠశాలలు పున ప్రారంభంతో ప్రతి ఒక్క ఉపాధ్యాయులు తమ బాధ్యతలుగా పాఠశాలకు వెళ్లాలన్నారు. పాఠశాలకు వెళ్ళని ఉపాధ్యాయుల పైన వెంటనే చర్యలు తీసుకోబడతాయి అన్నారు. పాఠశాలలు ప్రారంభం తర్వాత మారుమూల ప్రాంతంలో ఉన్న ప్రతి ఒక్క పాఠశాలను దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ సందర్శించడం జరుగుతుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. ప్రైవేటు సంస్థల కన్నా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాం అన్నారు. విద్యార్దులకు అక్షర జ్ఞానం అందించడంతో పాటు వారిని సామాజిక బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దే గురుతరమైన భాధ్యత ఉపాధ్యాయులపై వుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎంఈఓ మాత్రు నాయక్, కొండమల్లేపల్లి ఎంఈఓ నాగేశ్వరరావు, చందంపేట ఎంఈఓ శంకర్, నేరేడుగోమ్ము ఎంఈఓ రఘు,పాఠశాల ఉపాధ్యాయుల బృందం, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఏన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీజేఎఫ్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేద్దాం

## టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్



**చండూరు, మే 23, మన సాక్షి:**

తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ఆవిర్భవించి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని మే 31 న 25వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా హైద రాబాద్ జలవిహార్ లో నిర్వహిం చ తలపెట్టిన జర్నలిస్టుల జాతర మహాసభకు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులంతా పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని నల్లగొండ జిల్లా టీయూడబ్ల్యూజే - 143 అధ్యక్షులు గుండగోని జయశంకర్ పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా మునుగోడు ని యోజకవర్గం టీయూడబ్ల్యూజే - 143 కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో నియోజకవర్గస్థాయి జర్నలిస్టుల విస్తృత సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. టీజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ నాయకత్వంలో అన్ని రాజకీయ పార్టీలు, వివిధ వర్గాల ప్రజలను ఒక్క గొడుగు కిందికి చేర్చి తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఊపిరి ఊది రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర పోషిం చి న తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ముందు వరసలో నిలిచిందని, 25 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణాన్ని జర్నలిస్టులంతా కలిసికట్టుగా ఒక వేదికపై సమస్యలను చర్చించడానికి, 25 సంవత్సరాల పాటు తెలంగాణ జర్నలిస్టు ఫోరం పోషించిన పాత్ర పై జర్నలిస్టులతో చర్చించే అవకాశం ఉన్నందున నల్లగొండ జిల్లా ప్రతి మండలం నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలివచ్చి జర్నలిస్టుల జాతరను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

జర్నలిస్టుల విస్తృత సమావేశానికి నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్య క్షులు గాలెంక గురుపాదం కార్యక్రమంలో పాల్గొని జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ఇప్పటివరకు రెండు నియోజకవర్గాలలో టీజేఎఫ్ మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ జరిగిందని, మునుగోడు నియోజకవర్గం లో శుక్రవారం టీజేఎఫ్ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాలగూడ నియోజకవర్గాలలో గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ

కార్యక్రమానికి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సల్వాది జానయ్య, టీ యూడబ్ల్యూజే ఉపాధ్యక్షులు పోలగోని లక్ష్మీకాంత్ గౌడ్, హాజరు కాగా విస్తృతస్థాయి సమా వేశాని కి నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు సతీష్ అధ్యక్షత వహించారు. మునుగోడు నియోజకవర్గం టీయూడబ్ల్యూజే-143 ప్రధాన కార్యదర్శి కోడి రాములు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు కాంశెట్టి ప్రెస్ యాధయ్య,మునుగోడు మండల యూనియన్ అధ్యక్షులు జీడిమడ్ల బాబు, ప్రధాన కార్యదర్శి నెల్లికంటి శంకర్, గట్టుపల్ మండల యూనియన్ అధ్యక్షులు వర్కాలు వర్కాల అశోక్, ప్రధాన కార్యదర్శి చేరుపల్లి రమేష్,నాంపల్లి మండల యూనియన్ అధ్యక్షులు గడ్డం వెంకటే శ్వర్లు, కోట అయోధ్య, మర్రిగూడెం మండల అధ్యక్షులు వడ్డే రమేష్, ప్రధాన కార్యదర్శి గుణగంటి యాదయ్య గౌడ్ చండూరు కూర్పాటి శ్రవణ్, ఇరిగి సుధాకర్, గట్టుప్పల్ మండలాల యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శులు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 25న గ్రామ పాలన అధికారుల స్క్రీనింగ్ పరీక్ష

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ,మే 23 ,మన సాక్షి:**

ఈనెల 25న నల్గొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్న గ్రామ పాలనాధికారుల స్క్రీనింగ్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 276 మంది ఈ స్క్రీనింగ్ పరీక్షకు హాజరుకానున్నారని ఆమె వెల్లడించారు.ఈ పరీక్షల నిర్వహణకు ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ నోడల్ అధికారిగా వ్యవహరించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా క్రింది సూచనలను పాటించగలరు. అభ్యర్థులు ఉదయం 09:00 గంటలకు పరీక్షా కేంద్రానికి హాజరుకావలెను.ఉదయం 10:00 గంటల తరువాత ఏ అభ్యర్థికైనా పరీక్ష కేంద్రంలో ప్రవేశం అనుమతించబడదు.పరీక్ష సమయం: ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 01:30 వరకు.అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్ను ముందుగా డౌన్లోడ్ చేసుకొని, అందులో పేర్కొన్న సూచనలను పూర్తిగా చదివి రావాలి.హాల్ టికెట్తో పాటు ఒరిజినల్ గుర్తింపు కార్డు తీసుకురావాలి.ఒక పాస్ పోర్ట్ సైజు ఫోటో హాల్ టికెట్పై అంటించి, మరో ఫోటో నామినల్ రోల్ కోసం తీసుకురావాలి.అభ్యర్థులు బాల్పాయింట్ పెన్ తప్పనిసరిగా తీసుకురావాలి. ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు అనుమతించబడవు.తాగునీటి సీసా మాత్రమే అనుమతి ఉంటుంది అన్నారు.

# డప్పు,చెప్పు,చర్మకారులకు రూ:5 వేల పెన్షన్ వ్వాలి



**మిర్యాలగూడ,మే 23, మన సాక్షి:**

డబ్బు,చెప్పులు కుట్టుకునే, చర్మకారులకు రూ:5 వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ తో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.శుక్రవారం తెలంగాణ మాదిగ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ల చేతుల మీదుగా ఈ పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాదిగ సంఘాల నాయకులు మాట్లాడుతూ తరతరాలుగా డప్పు కొడుతూ, చెప్పులు కుడుతూ ఎంతోమంది జీవనం కొనసాగిస్తున్నారని, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని,వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని అన్నారు. ఈ సందర్భంగా డప్పు చెప్పు చర్మకారులకు 5000 రూపాయలు పెన్షన్ ప్రభుత్వం ద్వారా ఇప్పించడానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి స్కైలాబ్ నాయక్,సిద్ధు నాయక్, తెలంగాణ మాదిగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నందిపాటి ప్రభాకర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద శ్రీనివాస్,రాష్ట్ర కార్యదర్శి పెదమం వీరన్న , తెలంగాణ మాదిగహక్కుల పోరాట సమితి గౌరవ సలహాదారులు వెల్లంల శంకర్ యాదవ్,సంగం జగదీష్ నేత తదితరులు పాల్గొన్నారు.

# మరో 199 వ్యవసాయ సహకార సంఘాలు

హైదరాబాద్: కొత్తగా 199 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని సహకార శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించింది. రాష్ట్రంలో ప్రస్తుతం 908 ఉన్నాయి. 272 మండలాల్లో ఒకే ఒక్క సంఘం ఉంది. 81 మండల కేంద్రాల్లో ఒక్కటీ లేదు. సభ్యత్వంలోనూ అసమానతలున్నాయి. ఒక సంఘంలో 500 మంది సభ్యులు ఉండగా.. మరికొన్నింటిలో వేల మంది ఉన్నారు. 2013 తర్వాత కొత్త సంఘాలు ఏర్పాటు కాలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలు విస్తరించడంతో కొత్త సంఘాల కోసం డిమాండ్లు మొదలయ్యాయి.

# ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి హెచ్చరికలు..

తెలంగాణ: పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అర్హులకు ఇళ్ల కేటాయింపులో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తప్పవని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను హెచ్చరించారు. జూన్ 2న రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి ఇళ్లలో గృహప్రవేశాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటివరకు 1.95 లక్షల మంది లబ్ధిదారులను గుర్తించామని, మిగిలిన వారిని కూడా త్వరలో ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు.

తెలంగాణలో పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అందించనుంది. ఈ పథకం కోసం లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం వీటిని నిశితంగా పరిశీలించి.. అర్హులైన వారికి ఇళ్లను మంజూరు చేసే ప్రక్రియ ప్రారంభించింది. ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అక్రమాలు జరిగితే.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో ఎక్కడైనా అనర్హులకు



ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తే.. వాటిని మంజూరు చేసిన అధికారులపైనే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అవసరమైతే అలాంటి అదికారుల సర్వీసు రద్దు చేస్తామన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వస్తే.. ముందుగా సదరు అధికారిని సస్పెండ్ చేస్తామని.. ఆ తర్వాత నిజనిర్ధారణ చేసి.. ఆరోపణలు వాస్తవమని తేలితే.. అలాంటి అధికారిని సర్వీస్ నుంచి రిమూవ్ చేస్తామని వెల్లడించారు. గురువారం ఖమ్మం కలెక్టరేట్ లో మీడియాతో మాట్లాడుతూ పొంగులేటి ఈ వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వం భూభారతి, ఇందిరమ్మ ఇండ్లను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని చెప్పారు. భూభారతి అమలుపై ప్రత్యేక నిఘా ఉంటుందని వెల్లడించారు.

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుకు సంబంధించి.. మూడు, నాలుగు దశల్లో క్రాస్ చెక్ చేసిన తర్వాతే అర్హులకు ఇండ్లు కేటాయిస్తున్నామన్నారు. జూన్ 2న రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి ఇండ్లలో గృహ ప్రవేశాలు చేసేలా వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా పొంగులేటి చెప్పుకొచ్చారు. ఇప్పటి వరకు 1.95 లక్షల లబ్ధిదారులను గుర్తించామన్నారు. మిగిలిన వారిని ఈ నెలాఖరు లోపు ఎంపిక చేస్తామని తెలిపారు. అలానే ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు అదనంగా 10 వేల ఇండ్లు ఇస్తామన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో 9,800 చెంచు కుటుంబాలు ఉన్నట్లు గుర్తించామని, వాళ్లందరికీ ఇండ్లు ఇస్తామని మరోసారి ఆయన స్పష్టం చేశారు.

గత ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి వల్ల రాష్ట్రంలోని ప్రతీ కుటుంబం ఇబ్బంది పడిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి పథకం అమలు కింద పైలట్ మండలాలుగా ఎంపిక చేసిన వాటిల్లో వచ్చిన సమస్యల్లో.. కోర్టులో ఉన్నవాటిని తప్పించి మిగిలిన వాటిని జూన్ 2లోగా పరిష్కరిస్తామని తెలిపారు. అలానే రాష్ట్రంలో 413 గ్రామాలకు ఇప్పటి వరకు నక్షాలు, సర్వే రికార్డులు లేవని, వాటిలో ఐదింటిని పైలట్ గ్రామాలుగా ఎంపిక చేసి సర్వే చేయబోతున్నట్లు చెప్పారు.

# మెట్రో ఛార్జీలపై 10 శాతం డిస్కౌంట్..



హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో టికెట్ ధరలను 20 శాతం పెంచిన తర్వాత ప్రయాణికుల నుండి వ్యతిరేకత రావడంతో, మెట్రో యాజమాన్యం 10 శాతం డిస్కౌంట్ ప్రకటించింది. కనిష్ట ఛార్జీ రూ.11, గరిష్ట ఛార్జీ రూ.69గా నిర్ణయించారు. ఈ తగ్గింపు పేపర్, క్యూఆర్ టోకెన్, డిజిటల్ టికెట్లు, స్మార్ట్ కార్డులకు వర్తిస్తుందని వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో కొన్ని రోజుల క్రితం టికెట్ ధరలను 20 శాతం పెంచిన సంగతి తెలిసిందే. దీనిపై ప్రయాణికుల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తం అయ్యింది. టికెట్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సైతం దీనిపై సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. మెట్రో ధరలు తగ్గించకుంటే ట్రాఫిక్ పెరుగుతుందని తెలిపారు. ఇక ప్రయాణికుల అసహనం నేపథ్యంలో మెట్రో యాజమాన్యం దిగి వచ్చింది. పెంచిన ధరలపై 10 శాతం డిస్కౌంట్ ప్రకటించింది. డిస్కౌంట్ ఎప్పుడైనా ఎత్తి వేసే అవకాశం ఉందని.. అందుకే మెట్రో ఛార్జీలపై డిస్కౌంట్ కాకుండా.. ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా తాజాగా మెట్రో యాజమాన్యం..


మెట్రో కొన్ని రోజుల క్రితం టికెట్ ధరలను 20 శాతం పెంచి.. తాజాగా 10 శాతం డిస్కౌంట్ ప్రకటించింది. దీంతో టికెట్ ధరలు మారాయి. పెంచిన ధరల ప్రకారం.. మెట్రోలో కనీస టికెట్ ఛార్జీలు రూ.10 నుంచి రూ.12లకు, గరిష్ట ఛార్జీ రూ.60 నుంచి 75కు పెరిగాయి. ఇప్పుడు పది శాతం డిస్కౌంట్‌తో కనిష్ట ఛార్జీ రూ.11, గరిష్ట ఛార్జీ రూ.69కి తగ్గింది. తగ్గిన ధరలు మే 24 నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించింది.

## ఆ లేఖ కవిత రాయలేదా..?

# మరి హ్యాండ్ రైటింగ్ సంగతేంటి?

తెలంగాణ: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కేసీఆర్‌కు రాసినట్లుగా చెబుతున్న ఒక లేఖ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. వరంగల్ సభ నిర్వహణ, బీజేపీపై విమర్శల తీవ్రత, భవిష్యత్ పొత్తు ప్రచారాలపై అసంతృప్తి, ప్లీనరీల నిర్వహణ ఆవశ్యకతను ఈ లేఖలో కవిత వ్యక్తం చేసినట్లు ఉంది. అయితే, లేఖలోని సంతకం కవితది కాదని బీఆర్ఎస్ నేతలు వాదిస్తుండగా, ఆమె పాత లేఖలతో చేతిరాతను పోల్చుతూ కొందరు ఇది నిజమైన లేఖే అని అంటున్నారు. మంత్రి కోమటిరెడ్డి ఈ లేఖను కేటీఆర్, హరీష్‌రావు రాశారని ఆరోపించారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసినట్లుగా చెబుతున్న ఒక లేఖ సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది. ఈ లేఖలోని అంశాలు బీఆర్ఎస్ పార్టీ అంతర్గత పరిస్థితులు, భవిష్యత్ వ్యూహాలపై తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. వైరల్ అవుతున్న ఈ లేఖలో కవిత, వరంగల్‌లో ఇటీవల జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభ నిర్వహణ తీరుపై ఆమె అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు కనిపిస్తోంది.

అయితే ఈ లేఖ ప్రామాణికతపై బీఆర్ఎస్ నాయకులు స్పందిస్తున్నారు. లేఖ చివరన ఉన్న సంతకం కవితది కాదని కొందరు బీఆర్ఎస్ నేతలు వాదిస్తున్నారు. దీనికి సంబంధించి ఆమె సంతకం చేసిన పాత లేఖ ఒకటి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. బతుకమ్మను గూగుల్ డూడుల్‌గా ఫీచర్ చేయాల్సిందిగా కోరుతూ గూగుల్ ఇండియా





ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కవిత జైలుకు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ కేసులో తనకు ఎక్సైజ్ పాలసీతో ఎలాంటి ప్రమేయం లేదని రాసిన ఒక లేఖను కూడా కొందరు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారు. ఆ లేఖలోని చేతి రాత, కేసీఆర్‌కు రాసినట్లుగా చెబుతున్న ఈ లేఖలోని చేతి రాత ఒకే విధంగా ఉన్నాయని కొందరు వాదిస్తున్నారు. ఇది కచ్చితంగా కవిత రాసిన లేఖే అని మరికొందరు చెప్పుకొస్తున్నారు.

మేనేజింగ్ డైరెక్టర్‌కు రాసిన లేఖలో ఆమె ఒరిజినల్ సంతకం చేసిన ఆ రిక్వెస్ట్ లెటర్ ఒకటి కొందరు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ రెండింట్లో సంతకాలు వేరే విధంగా ఉండటంతో ఆ లేఖ కవిత రాసింది కాదంటూ బీఆర్ఎస్ నాయకులు వాదిస్తున్నారు. మరో పోస్ట్ లో.. "అన్నీ బానే చేశారుగానీ.. లాస్ట్ లో సంతకం పెట్టడం దగ్గర దొరికిపోయారు.. ఇలా అయితే కార్పొరేటర్ కూడా కాలేరు.. ఇది కవిత సంతకం కాదు" అంటూ ఓ పోస్ట్ వైరల్ అవుతోంది.

అంతే కాకుండా.. బీఆర్ఎస్ నాయకులు సామాజిక మాధ్యమాల్లో ఒక మీమ్‌ను పోస్ట్ చేస్తూ.. "లెటర్ రాసినోడు ఎవడో కానీ, కవితక్క లెక్క సంతకం చేయడం మర్చిపోయాడని ఎద్దేవా చేశారు. వారు ఈ చర్యను 'వాడి ఫేక్ వార్తల సృష్టి – వాడి మానసిక నీచత్వానికి పరాకాష్ట' అంటూ తీవ్రంగా విమర్శించారు.

మరోవైపు.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కవిత జైలుకు వెళ్ళిన విషయం తెలిసిందే. ఈ కేసులో తనకు ఎక్సైజ్ పాలసీతో ఎలాంటి ప్రమేయం లేదని రాసిన ఒక లేఖను కూడా కొందరు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారు. ఆ లేఖలోని చేతి రాత, కేసీఆర్‌కు రాసినట్లుగా చెబుతున్న ఈ లేఖలోని చేతి రాత ఒకే విధంగా ఉన్నాయని కొందరు వాదిస్తున్నారు. ఇది కచ్చితంగా కవిత రాసిన లేఖే అని మరికొందరు చెప్పుకొస్తున్నారు.

ఇదిలా ఉండగా.. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ లేఖపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్, హరీష్‌రావు కలిసి కవిత పేరుతో ఈ లేఖను రాశారని.. ఆ లేఖకు, కవితకు సంబంధమే లేదని ఆయన ఆరోపించారు. ఈ లేఖ ఆలోచన ఎలా వచ్చిందో, ఎక్కడ ప్లాన్ వేశారో తనకంతా తెలుసునని.. "ఆర్టిఫిషియల్ లేఖను కూడా సరిగా రాయలేకపోయారు" అని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ వచ్చే ఎన్నికల్లో బీజేపీతో కలుస్తుందని.. 20 లేదా 30 సీట్లలోనే బీఆర్ఎస్ పోటీ చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి జోస్యం చెప్పారు.

ఈ మొత్తం వ్యవహారంపై కల్వకుంట్ల కుటుంబం ఇప్పటివరకు ఎలాంటి అధికారిక వ్యాఖ్యలు చేయకపోవడం కూడా అనుమానాలకు తావిస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత బీఆర్ఎస్ పార్టీ పునర్నిర్మాణ దశలో ఉన్నందున.. ఇలాంటి అంతర్గత విశ్లేషణలు, వ్యూహాత్మక మార్పులు అత్యవసరమని భావిస్తున్నారు. ఈ లేఖలోని అంశాలు, అది నిజమైనా కాకపోయినా, బీఆర్ఎస్ పార్టీలో ప్రస్తుతం జరుగుతున్న అంతర్గత చర్చలను.. భవిష్యత్ కార్యాచరణపై ఉన్న ఆకాంక్షలను ప్రతిబింబిస్తున్నాయి. ఈ వివాదంపై పూర్తి స్పష్టత రావాలంటే.. కల్వకుంట్ల కుటుంబం స్పందించాల్సిందే. అప్పటివరకు ఈ లేఖ తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగానే కొనసాగుతుంది.

# ప్రయాణికులకు అలర్ట్.. పలు రైళ్లు రద్దు..

తెలంగాణ: ఈ నెలలో రైలు ప్రయాణాలు బుక్ చేసుకున్నారా.. అయితే రైల్వే శాఖ మీకోసం కీలక అలర్ట్ ప్రకటించింది. ట్రాక్ మరమ్మతులు, లోకో షెడ్యూలింగ్, మహబూబాబాద్‌లో మూడో లైన్ పనుల కారణంగా పలు రైళ్లను రద్దు చేసింది. ఖమ్మం మీదుగా వెళ్లే కొన్ని రైళ్లను మే 2 నుంచి 29 వరకు తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మరికొన్ని రైళ్ల మార్గాలను మళ్లించారు. ప్రయాణికులు ఈ మార్పులను గమనించి ప్రయాణాలు ప్లాన్ చేసుకోవాలని సూచించారు.



వేసవి కాలం సెలవులు.. దానికితోడు ఈ నెలలో చాలా వరకు పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు ఉన్నాయి. దీంతో చాలా మంది వెకేషన్స్, బంధువుల ఇళ్లకు వెళ్లడం, ఫంక్షన్స్‌కు హాజరు కావడం వంటి కార్యక్రమాలతో బిజీగా గడుపుతుంటారు. అయితే దూర ప్రాంతాలకు వెళ్లాలనుకునే వారు రైలు ప్రయాణానికే ఓటేస్తారు. తక్కువ ఖర్చుతో సౌకర్యవంతంగా ప్రయాణం చేయవచ్చని భావించి.. నెలల ముందుగానే ట్రైన్ టికెట్ బుక్ చేసుకుంటారు. మరి మీరు కూడా ఈ జాబితాలో ఉంటే.. రైల్వేశాఖ మీకోసం కీలక అప్డేట్ విడుదల చేసింది. పలు రైళ్లను రద్దు చేయడమే కాక కొన్నింటి మార్గం మళ్లించింది. మరి ఈ జాబితాలో మీరు వెళ్లాలనుకున్న రూట్ ఉందేమో చూసుకొండి.

రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. పలు రైళ్లను రద్దు చేయడమే కాక.. కొన్నింటి మార్గాన్ని మళ్లించింది. అయితే ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణం.. పలు చోట్ల ట్రాక్ మరమ్మతులు, లోకో షెడ్యూలింగ్, అలాగే మహబూబాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలో జరుగుతున్న మూడో లైన్ పనులు. ఈ నేపథ్యంలోనే రైల్వే శాఖ రైళ్ల రద్దు నిర్ణయం తీసుకుంది. నేటి నుంచి అనగా మే 23 నుంచి 29 వరకు ఖమ్మం రైల్వేస్టేషన్ మీదుగా వెళ్లే పలు రైళ్లను తాత్కాలికంగా రద్దు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

రైల్వే శాఖ నిర్ణయంతో తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రయాణికులకు కొంత అసౌకర్యం కలిగే అవకాశం ఉంది. రైళ్ల రద్దు నిర్ణయాన్ని దృష్టిలో పెట్టుకుని.. ప్రయాణికులు తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని రైల్వే శాఖ సూచించింది. మరిన్ని వివరాలు కోసం ఖమ్మం రైల్వే స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నేటి నుంచి అనగా మే 23 నుంచి 29 వరకు పలు రైళ్లను రద్దు చేశారు. ఆ వివరాలు..

తెలుగు రాష్ట్రాల మధ్య రద్దైన రైళ్లు..

1సికింద్రాబాద్-గుంటూరు (రైలు నం.12706)
1సికింద్రాబాద్-విజయవాడ (రైలు నం.12714)
1డోర్నకల్-విజయవాడ(రైలు నం.67767)
1విజయవాడ-భద్రాచలం రోడ్ (రైలు నం. 67215)
1గుంటూరు-సికింద్రాబాద్ (రైలు నం.12705)
1విజయవాడ-సికింద్రాబాద్ (రైలు నం.12713)
1విజయవాడ-డోర్నకల్ (రైలు నం.67768)
1భద్రాచలం రోడ్-విజయవాడ (రైలు నం.67216)
1ఇతర రద్దైన రైళ్ల వివరాలు..
1ఇండోర్-కొచ్చివెల్లి (రైలు నం.22645) ఈనెల 23న రద్దయ్యింది.
1కొచ్చివెల్లి-ఇండోర్ (రైలు నం.22646) 24న
1హిస్సార్-తిరుపతి (రైలు నం. 04717) 24న,
1గోరఖ్‌పూర్-కొచ్చివెల్లి (రైలు నం. 12511) ఈ నెల 23,25న
1గాంధీధామ్-విశాఖపట్నం (రైలు నం.20804) 25న
1తిరువనంతపురం-కోర్బా (రైలు నం. 22648) 26న,
1తిరుపతి-హిస్సార్ (రైలు నం.04718) 26న,
1సికింద్రాబాద్-తిరుపతి (రైలు నం. 07482) 26న
1కోర్బా-తిరువనంతపురం (రైలు నం. 22647) 28న,
1కొచ్చివెల్లి-గోరఖ్‌పూర్ (రైలు నం. 12512) మే 25, 27, 28న
1విశాఖపట్నం-న్యూఢిల్లీ (రైలు నం. 20805), 27, 28న
1న్యూఢిల్లీ-విశాఖపట్నం (రైలు నం.20806) 27, 28న రద్దు చేశారు.
1ఈరైళ్లను విజయవాడ-వరంగల్ మార్గంలో రద్దు చేసి.. దారి మళ్లించారు.

# హైకోర్టును ఆశ్రయించిన వైవీ సుబ్బారెడ్డి భార్య..

తెలంగాణ: అయితే కొందరు ప్రైవేటు వ్యక్తులు ఆ భూమిని ఆక్రమించాలని ప్రయత్నిస్తున్నట్లు స్వర్ణలతారెడ్డి ఆరోపించారు. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన జి.నర్సింహారెడ్డి, షేక్ ఇస్లాముద్దీన్, కొప్పుల మల్లారెడ్డి తమ భూమిని ఆక్రమించాలని చూస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై గతంలో గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశామని.. అయినా వారు పట్టించుకోవడం లేదని ఆమె పిటిషన్‌లో వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రైవేటు వ్యక్తులు తమ భూమిలోకి ప్రవేశించకుండా రక్షణ కల్పించేలా పోలీసులను ఆదేశించాలని ఆమె కోర్టును అభ్యర్థించారు.

బుధవారం ఈ పిటిషన్‌ను పరిశీలించిన జస్టిస్ జె.శ్రీనివాసరావు ధర్మాసనం.. కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ అంశంలో పిటిషనర్‌తో పాటు ప్రైవేటు ప్రతివాదుల వాదన విని రెండువారాల్లో తగిన నిర్ణయం తీసుకోవాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌ను ఆదేశించింది.



అలానే దీని గురించి స్వర్ణలతా రెడ్డికి సమాచారం ఇవ్వాలని తెలిపింది. తదుపరి విచారణ జూన్ 23కు వాయిదా వేశారు.

ఈ వివాదంలో సీనియర్ కౌన్సిల్ వినోద్ కుమార్ దేశ్‌పాండే.. సర్వలతా రెడ్డి తరఫున వాదనలు వినిపించారు. సర్వే నంబర్ 87లో మొత్తం 8 ఎకరాల స్థలం ఉందని తెలిపారు. తన క్లైంట్ అక్కడ 2.08 ఎకరాల భూమిని.. అసలు యజమాని నుంచే కొనుగోలు చేసిందన్నారు. అంతేకాక ఆ భూమి తన క్లైంట్ పేరు మీద రిజిస్టర్ అయినట్లు రెవెన్యూ రికార్డ్‌లో ఎంట్రీలు కూడా ఉన్నాయని తెలిపారు. ఈ భూమి అక్రమ ఆక్రమణకు సంబంధించి పోలీసులకు అనేక సార్లు ఫిర్యాదు చేసినప్పటికి వారు సరైన చర్యలు తీసుకోలేదని ఆయన కోర్టుకు తెలిపారు.

ఈ భూమి విలువ రూ.200 కోట్లు అని తెలుస్తోంది. తమ పేరిటి ఉన్న ఈ భూమిని రాజకీయ పలుకుబడి ఉన్న ఎ.అనిల్‌రెడ్డి కబ్జా చేశారని గతంలోనే వైవీ స్వర్ణలతారెడ్డి గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే, భూమి తమదేనంటూ నర్సింహారెడ్డి అనే వ్యక్తి తరఫున ఆయన వాచ్‌మన్ ఫిర్యాదు చేయగా ఇరువర్గాలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇక తాజాగా ఇదే వివాదంపై స్వర్ణలతా రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.

# సర్పంచ్ ఎన్నికలకు ముహూర్తం ఫిక్స్..

తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. జూన్ చివరి వారం లేదా జులై మొదటి వారంలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించినట్లు సమాచారం. గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులు క్లియర్ చేయడంతో పాటు ప్రభుత్వ పథకాల అమలు వేగవంతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుంది. ఎన్నికల సంఘం ఇప్పటికే ఏర్పాట్లు చేస్తోంది. త్వరలో మరో ఎన్నికల నగరా మోగనుంది. అదే స్థానిక సంస్థల ఎన్నికలు. ఎన్నికల తేదీని ప్రభుత్వం ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటించలేదు. కానీ ఆశావాహులు మాత్రం వారి ప్రయత్నాలు ప్రారంభించారు. ఓటర్లను ఆకర్షించే కార్యక్రమాలు మొదలుపెట్టారు. మరో నెల, రెండు నెలల్లో నోటిఫికేషన్ వస్తుంది.. అప్పటి వరకు ఆగడం ఎందుకన్నట్లు.. ప్రచార కార్యక్రమాల్లో మునిగిపోయారు. ఇప్పటికే గ్రామాల్లో.. స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. కొన్ని గ్రామాల్లో అయితే ప్రత్యేక మేనిఫెస్టోలు, సర్పంచ్ పదవుల వేలం పాటలు కూడా నిర్వహిస్తున్నారు. అయితే ఇప్పటి వరకు ఈ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం నుంచి స్పష్టత రాలేదు. తాజాగా సర్పంచ్ ఎన్నికలపై కీలక అప్డేట్ వచ్చింది. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు ముహూర్తం ఫిక్స్ చేసింది.

తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికలు.. ఎప్పుడు జరుగుతాయి అనే దానిపై జనాల్లో ఆసక్తి నెలకొని ఉంది. ఎన్నికల తేదీ ఎప్పుడు ఫిక్స్ చేస్తారా అని అందరూ ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా సర్పంచ్ ఎన్నికలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చినట్లు సమాచారం అందుతుంది. జూన్ చివరి వారం లేదా జులై మొదటి వారంలో ఈ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గ్రామపంచాయతీల పెండింగ్ బిల్లులు క్లియర్ చేయడంతో పాటు ప్రభుత్వ పథకాలు త్వరగా అమలు కావాలంటే సర్పంచులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం తెలంగాణలో సర్పంచుల పదవి కాలం ముగిసింది. గ్రామాల్లో సర్పంచ్లకు అధికారులు లేకుండా పోయాయి. దీంతో పాలన ఎక్కడికక్కడ ఆగిపోయిందని తెలుస్తోంది. అందుకే వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించి.. ప్రజలకు మెరుగైన పాలన అందించే దిశగా అడుగులు వేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుంది.

# ర్యాపిడో సేవల విస్తరణ.. ఇకపై ఆ 11 పట్టణాల్లో కూడా



హైదరాబాద్: నగరంలో ప్రజాదరణ పొందిన ర్యాపిడో సేవలు తెలంగాణలోని పలు పట్టణాలకు విస్తరించనున్నాయి. సిద్దిపేట, నల్గొండతో సహా 11 నగరాల్లో త్వరలో సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇదిలా ఉండగా, ర్యాపిడో, ఓలా వంటి యాప్‌లు అడ్వాన్స్ టిప్ పేరుతో వినియోగదారులను ప్రోత్సహిస్తున్న విషయం వివాదాస్పదమైంది.

ప్రస్తుతం అన్ని ప్రధాన నగరాల్లో ర్యాపిడో, ఉబర్, ఓలా వంటి యాప్ ఆధారిత రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. సొంత వాహనాలు లేని వారు, డ్రైవింగ్ రాని వారు, అలానే బస్ స్టాపులు, రైల్వే స్టేషన్‌లకు దూరంగా ఉన్న వారు త్వరగా, సౌకర్యవంతంగా ప్రయాణం చేయడం కోసం ర్యాపిడో, ఉబర్ వంటి రైడింగ్ సేవలను వినియోగించుకుంటున్నారు. గతంలో హైదరాబాద్‌లో కేవలం క్యాబ్ సర్వీసులు మాత్రమే అందుబాటులో ఉండేవి. ఇప్పుడు ర్యాపిడో, ఉబర్ వంటివి రావడం వల్ల.. బైక్, ఆటో సర్వీసులు కూడా అందుబాటులోకి వచ్చాయి. నగరంలో వీటికి ఫుల్లు డిమాండ్ ఉంది. ఈ నేపథ్యంలో ర్యాపిడో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ వ్యాప్తంగా సర్వీసులను విస్తరించేందుకు ముందుకు వచ్చింది.

**వినియోగదారులు.. క్యాబ్, ఆటో, బైక్ సేవల కోసం బుక్ చేసుకుంటే.. 'అడ్వాన్స్ టిప్' ఆఫర్ చేస్తారా.. అలా అయితే త్వరగా రైడ్ బుక్ అయ్యే అవకాశం ఉందంటూ వినియోగదారుల మొబైల్‌కు మెసేజ్ వస్తోంది. పైగా అడ్వాన్స్ టిప్ అంటూ భారీ మొత్తంలో చూపుతుంది. టిప్ ఇవ్వడానికి అంగీకరిస్తే.. త్వరగా రైడ్ బుక్ అవుతుందని తెలుపుతుంది. ఇలా అడ్వాన్స్ టిప్ చూపించి.. అది ఇస్తేనే రైడ్ త్వరగా బుక్ అవుతుందని చెప్పి.. టిప్ ఇచ్చేందుకు యూజర్‌ను బలవంతం చేస్తున్నాయి ఈ యాప్స్.**

ర్యాపిడో తెలంగాణ వ్యాప్తంగా తన సేవలను విస్తరించేందుకు రెడీ అవుతోంది. ఇప్పటికే పలు నగరాల్లో రైడింగ్ సేవలను అందిస్తున్న సంస్థ.. తాజాగా తెలంగాణలోని మరో 11 పట్టణాలకు ఈ సేవలను విస్తరించనుంది. వీటిలో భువనగిరి, సూర్యాపేట, నల్గొండ, నిజామాబాద్, కొత్తగూడెం, ఆదిలాబాద్, రామగుండం, కామారెడ్డి, సిద్ధిపేట, మహబూబ్‌నగర్, సంగారెడ్డి వంటి పట్టణాల్లో.. త్వరలో ర్యాపిడో సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. వీటి ద్వారా ప్రయాణికులు అతి తక్కువ ధరకే బైక్, ఆటో సర్వీసులను బుక్ చేసుకోవచ్చని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఇక తాజాగా రైడింగ్ యాప్స్ అయిన ర్యాపిడో, ఓలాకు సంబంధించి ఓ వివాదం నడుస్తోంది. అదే అడ్వాన్స్ టిప్ అంశం. వినియోగదారులు.. క్యాబ్, ఆటో, బైక్ సేవల కోసం బుక్ చేసుకుంటే.. 'అడ్వాన్స్ టిప్' ఆఫర్ చేస్తారా.. అలా అయితే త్వరగా రైడ్ బుక్ అయ్యే అవకాశం ఉందంటూ వినియోగదారుల మొబైల్‌కు మెసేజ్ వస్తోంది. పైగా అడ్వాన్స్ టిప్ అంటూ భారీ మొత్తంలో చూపుతుంది. టిప్ ఇవ్వడానికి అంగీకరిస్తే.. త్వరగా రైడ్ బుక్ అవుతుందని తెలుపుతుంది. ఇలా అడ్వాన్స్ టిప్ చూపించి.. అది ఇస్తేనే రైడ్ త్వరగా బుక్ అవుతుందని చెప్పి.. టిప్ ఇచ్చేందుకు యూజర్‌ను బలవంతం చేస్తున్నాయి ఈ యాప్స్. ఒక్కసారి టిప్ ఇస్తే దాన్ని వెనక్కి తీసుకునే అవకాశం లేదు. అయితే తాజాగా ఈ అంశం సీసీపీఏ దృష్టికి రావడంతో దీనిపై చర్యలకు రెడీ అయ్యింది. ఈ అంశంలో ఇప్పటికే ఉబర్‌కు నోటీసులు జారీ చేయగా.. తాజాగా ఓలా, ర్యాపిడోపైనా విచారణ ప్రారంభించింది. ఇవి కూడా అడ్వాన్స్ టిప్ వసూలు చేస్తున్నట్లు తెలిస్తే.. చర్యలు తప్పవని హెచ్చరించింది.

# మున్నా భయ్యాతో రామ్ చరణ్ ఫైట్..





రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబినేషన్లో వస్తున్న 'పెద్ది' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో కీలక సన్నివేశాలు, యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా చరణ్ షూటింగ్ అప్డేట్ ఇచ్చారు. దివ్యేందు శర్మతో కలిసి రామ్ చరణ్ ఫైట్ సీన్స్ లో పాల్గొంటున్నారు. రూరల్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతున్న ఈ చిత్రం 2026 మార్చి 27న విడుదల కానుంది.

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం 'పెద్ది' సినిమాలో నటిస్తున్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్, ఫస్ట్ షాట్ గ్లింప్స్ కి హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది.. సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది. నెక్స్ట్ అప్డేట్ కోసం మెగా ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తుండగా.. తాజాగా పెద్ది టీం సోషల్ మీడియాలో ఓ స్పెషల్ పోస్ట్ షేర్ చేసింది.

రామ్ చరణ్ 'పెద్ది' షూటింగ్ కి కాస్త బ్రేక్ ఇచ్చి, ఫ్యామిలీతో కలిసి ఇటీవల లండన్ వెళ్లిన సంగతి తెలిసిందే. అక్కడ మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో తన మైనపు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈమధ్యనే యూకే నుంచి తిరిగొచ్చిన చెర్రీ.. ఆలస్యం చేయకుండా వెంటనే సెట్స్ లో అడుగుపెట్టారు. హైదరాబాద్ లో ప్రారంభమైన లేటెస్ట్ షెడ్యూల్ షూటింగ్ లో పాల్గొంటున్నారు. హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, చరణ్ ఇన్స్టాగ్రామ్ వేదికగా ఓ అప్డేట్ పంచుకున్నారు. యాక్షన్-ప్యాక్డ్ షెడ్యూల్ షూట్ ఫుల్ స్వింగ్ లో జరుగుతోందని తెలిపారు.

'పెద్ది' సినిమాలో రామ్ చరణ్ కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తుండగా.. మీర్జాపూర్ మున్నా భయ్యా దివ్యేందు శర్మ, కన్నడ నటుడు శివరాజ్ కుమార్, సీనియర్ యాక్టర్ జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజా షెడ్యూల్ లో రామ్ చరణ్, దివ్యేందు శర్మ లపై ఓ భారీ ఫైట్ సీక్వెన్స్ షూట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కొన్ని కీలకమైన సన్నివేశాలను కూడా చిత్రీకరిస్తున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఈ సందర్భంగా సెట్స్ లో రామ్ చరణ్, దివ్యేందు, బుచ్చిబాబు కలిసి దిగిన ఫోటోలను ఎక్స్ లో పోస్ట్ చేసారు.

"పెద్ది షూటింగ్ హైదరాబాద్‌లో వేసిన ఒక భారీ సెట్‌లో వేగంగా జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణంపై భారీ యాక్షన్ సన్నివేశంతో పాటుగా కొన్ని కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించనున్నారు" అని చిత్ర యూనిట్ వెల్లడించింది. ఫోటోలు చూస్తుంటే ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ షూటింగ్ జరుగుతున్నట్లు కనిపిస్తోంది. నవ్వుతూ, డిస్కషన్ చేసుకుంటూ హార్డ్ వర్క్ చేస్తున్నామని చెర్రీ ఇన్స్టాగ్రామ్ లో పేర్కొన్నారు.



ఇక రెడీగా ఉండండి.. షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుందని ట్వీట్ వేశారు. పైగా ఇందులో ఓ చిన్న క్లారిటీ ఇచ్చారు. ఇదేమీ రీమేక్ కాదని అర్థం అవుతోంది. రిటన్ అండ్ డైరెక్టెడ్ బై హరీష్ శంకర్ అని కనిపిస్తోంది. అంటే సొంత కథతోనే హరీష్ శంకర్ తీస్తున్నాడని అర్థం అవుతోంది.

పవన్ కళ్యాణ్ ప్రస్తుతం వరుసగా సినిమాలతో బిజీ అవ్వాలని అనుకుంటున్నాడు. ఇచ్చిన కమిట్మెంట్లను ముందుగా ఫినిష్ చేయడమే ధ్యేయంగా పెట్టుకున్నట్టు అనిపిస్తుంది. హరి హర


# త్వరలోనే 'ఉస్తాద్' షూట్ ప్రారంభం..

వీరమల్లు షూటింగ్‌ను పవన్ కళ్యాణ్ ఫినిష్ చేశాడు. ఇక ఇప్పుడు ఓజీ మూవీ షూట్‌ను ఫినిష్ చేయాలని చూస్తున్నాడు. ఆల్రెడీ శరవేగంగా ఓజీ షూటింగ్ జరుగుతోంది. ఈ నెల మొత్తం ఓజీకే డేట్లు కేటాయించినట్టుగా తెలుస్తోంది. వెంటనే ఉస్తాద్ మూవీని కూడా ఫినిష్ చేయాలని పవన్ కళ్యాణ్ అనుకుంటున్నాడట.

హరీష్ శంకర్ దర్శకత్వంలో భవదీయుడు భగత్ సింగ్ అనే చిత్రాన్ని మైత్రి మూవీస్ స్టార్ట్ చేసిన సంగతి తెలిసిందే. పవన్ కళ్యాణ్ మీద ఓ స్పెషల్ పోస్టర్‌ను కూడా వదిలారు. చివరకు ఆ కథ మారిపోయి.. మధ్యలో థేరీ రీమేక్ వచ్చింది. ఆ థేరీ రీమేక్ మీద హరీష్ శంకర్ కొన్ని రోజులు వర్క్ చేసినట్టుగా సమాచారం. ఇక రీమేక్‌లు వర్కౌట్ కావని అనుకున్నారో ఏమో మళ్లీ కథను మార్చినట్టుగా తెలుస్తోంది. ఇక ఇప్పుడు హరీష్ శంకర్ సొంత కథతోనే ఉస్తాద్ భగత్ సింగ్ రాబోతోన్నట్టుగా సమాచారం.

తాజాగా మైత్రి మూవీస్ ఓ అప్డేట్ ఇచ్చింది. ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుందిన అప్డేట్ ఇచ్చింది. ఇక వెంటనే అప్డేట్లు కూడా ఉంటాయన్నట్టుగా హింట్ ఇచ్చింది. రిటన్ అండ్ డైరెక్టర్ బై హరీష్ శంకర్ అని వేశారు. చూస్తుంటే సొంత కథతోనే హరీష్ శంకర్ ఈ సారి పవన్ కళ్యాణ్‌ను డైరెక్ట్ చేస్తున్నట్టుగా ఉంది.

ఓ ఏడాది, రెండేళ్ల క్రితం ఓ వారం పాటు పవన్ కళ్యాణ్ మీద కొన్ని సీన్లను హరీష్ శంకర్ షూట్ చేసిన సంగతి తెలిసిందే. ఓ ఫైట్ సీక్వెన్స్‌ను షూట్ చేయడం, దాంట్లోంచి ఓ చిన్న పాటి గ్లింప్స్‌ను కట్ చేసి వదిలిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు పవన్ కళ్యాణ్ పూర్తి స్థాయిలో డేట్లు ఇవ్వబోతోన్నట్టుగా సమాచారం. పవన్ కళ్యాణ్ ఒకేసారి బల్క్‌గా డేట్లు ఇస్తుండటంతో ఈ సారి ఎలాగైనా షూటింగ్ ఫినిష్ చేయాలని టీం గట్టిగా ఫిక్స్ అయిందట. హరీష్ శంకర్ కూడా షూటింగ్ ఎప్పుడంటే అప్పుడు రెడీ అన్నట్టుగా ఉన్నాడట. స్క్రిప్ట్ ఆల్రెడీ రెడీగానే ఉందని సమాచారం. ఇతర క్యాస్టింగ్ డేట్స్ మాత్రం కాస్త అడ్జస్ట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇప్పుడు శ్రీలీల డేట్లు దొరుకతాయా లేదా? అన్నది చూడాలి. ఇక పవన్ కళ్యాణ్ కోసం డేట్లు అడ్జస్ట్ చేయడం అంత కష్టమైన పని కాదన్న సంగతి తెలిసిందే.



థగ్ లైఫ్ ప్రమోషన్స్‌లో కహల్ హాసన్, మణిరత్నం ప్రస్తుతం ఫుల్ బిజీగా ఉన్నారు. చెన్నైలో మీడియాతో మాట్లాడుతూ వీరంతా అనేక విషయాల్ని పంచుకుంటూ ఉన్నారు. ఇక థగ్ లైఫ్ అనే టైటిల్‌ను కమల్ హాసన్ సూచించాడట. అసలు కమల్ వద్దకు వేరే ఐడియాతో మణిరత్నం వెళ్లాడట. కానీ దానికి చాలా ఖర్చు అవుతుందని అన్నాడట. ఆ టైంలోనే ఈ పాయింట్‌ను కమల్ చెప్పాడట.

పొన్నియన్ సెల్వన్ తరువాత మణిరత్నం మళ్లీ ఎలాంటి సినిమా తీస్తారా? అని అంతా ఎదురుచూశారు. ఏ స్టార్ హీరోతో సినిమా చేస్తాడా? అని అనుకున్నారు. అందరి అంచనాల్ని తలకిందులు చేసేలా మళ్లీ మణిరత్నం ఇప్పుడు 'థగ్ లైఫ్' అంటూ ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. పొన్నియన్ సెల్వన్‌తో అందరినీ మెప్పించలేకపోయిన మణిరత్నం ఈ సారి 'థగ్ లైఫ్' అంటూ తన సత్తాను చాటుకునేందుకు జూన్ 5న వస్తున్నారు. అసలు ఈ 'థగ్ లైఫ్' ఎలా మొదలైందో తాజాగా మణిరత్నం వివరించారు.

# ఖర్చు అవుతుందని పక్కన పెట్టాం

పొన్నియన్ సెల్వన్ తరువాత మణిరత్నం ఓ ఐడియాతో కమల్ వద్దకు వెళ్లాడట. ఆ పాయింట్ విన్న కమల్.. దానికి ఎక్కువగా ఖర్చు అవుతుందని అన్నాడట. ఆ తరువాత కమల్ తన వద్ద ఉన్న ఓ పాయింట్‌ను మణిరత్నంకు ఇచ్చాడట. ఆ పాయింట్‌ను డెవలప్ చేశాడట మణిరత్నం. అదే ఇప్పుడు థగ్ లైఫ్‌గా మారిందట. ఇక థగ్ లైఫ్ అనే టైటిల్‌ను కూడా కమల్ హాసన్ సూచించాడట. ఇందులో త్రిష పాత్ర చాలా డిఫరెంట్‌గా ఉంటుందని మణిరత్నం అన్నాడు. పొన్నియన్ సెల్వన్‌లో కుందవై పాత్రలో త్రిషను చూసిన దానికి ఈ చిత్రంలో చూసే దానికి చాలా తేడా ఉంటుందని, అదే విషయాన్ని ముందుగానే త్రిషకు చెప్పానని మణిరత్నం అన్నాడు. శింబు, కమల్ హాసన్ మధ్య వచ్చే పోరు, యాక్షన్ సీక్వెన్స్‌లే థగ్ లైఫ్‌కు ప్లస్ అయ్యేలా కనిపిస్తోంది. థగ్ లైఫ్ ట్రైలర్ ఇప్పటికే అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ ట్రైలర్ వచ్చే వరకు అంతా కూడా శింబు, త్రిష జోడి ఉంటుందని అంతా అనుకున్నారు. కానీ ట్రైలర్‌లో మాత్రం త్రిషతో కమల్ రొమాన్స్ కనిపించింది. అదే ఈ ట్రైలర్‌కు పెద్ద షాక్ అని అంతా అనుకున్నారు.

ఇక థగ్ లైఫ్ టీం ఈ రోజు హైదరాబాద్‌కు రానుంది. తెలుగు మీడియాతో ముచ్చటిస్తూ ఇక్కడి ఆడియెన్స్‌తో ఇంటరాక్ట్ కానుంది. తమిళ మార్కెట్‌తో పాటుగా తెలుగు మార్కెట్లోనూ థగ్ లైఫ్‌కు ఫుల్ డిమాండ్ ఉంటుందన్న సంగతి తెలిసిందే. మరి ఈ థగ్ లైఫ్‌తో ఈ సారి అయినా మణిరత్నం పూర్తి స్థాయిలో సక్సెస్ అవుతాడో లేదో చూడాలి. కమల్ హాసన్ అయితే భారతీయుడు 2 అంటూ చివరగా డిజాస్టర్‌ను అందించాడు. మరో వైపు మణిరత్నం కూడా చివరగా పొన్నియన్ సెల్వన్ అంటూ అందరినీ మెప్పించలేకపోయాడు. మరి ఈ ఇద్దరూ కలిసి ఇప్పుడు థగ్ లైఫ్ అంటూ హిట్టు కొట్టేందుకు వచ్చారు. ఈ మూవీ తరువాత నవీన్ పొలిశెట్టితో మణిరత్నం ఓ జెన్ జీ లవ్ స్టోరీని ప్రయత్నిస్తున్నట్టుగా సమాచారం.

# త్వరలోనే మీకు తెలుస్తుంది..



మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర చిత్రం కేన్స్ ఫెస్టివల్‌లో సందడి చేసింది. విశ్వంభర సినిమాను అందరికీ పరిచయం చేయాలని యూవీ క్రియేషన్స్, నిర్మాత వంశీ కేన్స్ ఫెస్టివల్‌కు వెళ్లారు. ఇక అక్కడ విశ్వంభర గురించి ప్రత్యేకంగా చెప్పినట్టు కనిపిస్తోంది. విశ్వంభర కాన్సెప్ట్ తెలియజేసేలా ఓ పెట్టెను వంశీ పట్టుకెళ్లాడు. మరి ఆ పెట్టెలో ఏం ఉందా? అని అంతా ముచ్చట్లు పెట్టుకుంటున్నారు. ఇక విశ్వంభర నుంచి త్వరలోనే మంచి అప్డేట్ రాబోతోందని తెలుస్తోంది.

విశ్వంభర ఎలా ఉంటుందో అని రీసెంట్‌గానే శ్రీనివాస్ గవిరెడ్డి హింట్ ఇచ్చాడు. ఇక శ్రీనివాస్ ఇచ్చిన విశ్వంభర ఫస్ట్ రివ్యూ అందరిలోనూ హైప్ పెంచేసింది. చిరంజీవి ఫ్యాన్స్ కోరుకునే ప్రతీ అంశం ఉంటుందని, మాస్ ఆడియెన్స్‌ను మెప్పించేలా అన్ని కమర్షియల్ అంశాలతో విశ్వంభరను రూపొందించారని చెప్పుకొచ్చాడు. ఇకపై వచ్చే ప్రతీ అప్డేట్ కూడా ఆడియెన్స్‌లో అంచనాలు పెంచేలానే ఉంటుందని కూడా తెలిపాడు శ్రీనివాస్ గవిరెడ్డి.

విశ్వంభరను ప్రమోట్ చేసేందుకు కేన్స్ ఫెస్టివల్‌కు వెళ్లిన వంశీ ఇలా ఓ పెట్టెతో కనిపించాడు. ఆ పెట్టెలో బుక్ ఉన్నట్టుగా తెలుస్తోంది. ఆ పుస్తకంలో ఏం ఉంది? అంటూ చిత్రయూనిట్ మరింత క్యూరియాసిటీని పెంచేసింది. ఇక త్వరలోనే అదిరిపోయే అప్డేట్ రాబోతోందని హింట్ ఇచ్చారు. త్వరలోనే విశ్వంభర ప్రపంచం గురించి మీకు తెలుస్తుంది.. ఎపిక్ విశ్వంభర బుక్‌ను త్వరలోనే రివీల్ చేస్తాం అంటూ చిత్రయూనిట్ ట్వీట్ వేసింది. ఆల్రెడీ టీజర్‌కు సంబంధించిన పనులు అయితే పూర్తయ్యాయ్ అని సమాచారం. ఇంకా రిలీజ్ డేట్, రిలీజ్ మంత్ ఫిక్స్ అవ్వకపోవడంతోనే టీజర్‌ను వదలడం లేదట. ఒక వేళ టీజర్‌ను వదిలితే.. అందులో కచ్చితంగా రిలీజ్ డేట్ గానీ, రిలీజ్ మంత్ గానీ చెప్పాల్సి ఉంటుంది. అందుకే ముందు విడుదల తేదీని ఫిక్స్ అయిన తరువాత టీజర్‌ను వదలాలని చిత్రయూనిట్ అనుకుంటోందట. మరి విశ్వంభరను ఏ సీజన్‌లో రిలీజ్ చేస్తారో చూడాలి.



# ఇంత గర్వంగా ఎప్పుడూ లేనంటూ....

యాంకర్ కమ్ యాక్టర్ అనసూయ భరద్వాజ్ ఇటీవల కొత్త ఇంట్లోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. గృహ ప్రవేశానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను ఆమె సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఆ తర్వాత తన కొత్తింట్లో హోమాలు, పూజలు, సత్యనారాయణ వ్రతం చేసినట్లు ఇన్స్టాగ్రామ్ ద్వారా తెలిపింది. అయితే ఇప్పుడు అనసూయ నివాసంలో మరో శుభకార్యం జరిగింది. ఈ విషయాన్ని ఆమె తాజాగా వెల్లడించింది.

అనసూయ తన పెద్ద కొడుకు శౌర్య భరద్వాజ్ ఉపనయనం వేడుక నిర్వహించింది. దీనికి సంబంధించిన వీడియోను ఆమె ఇన్‌స్టాలో షేర్ చేసింది. జెన్ ఆల్ఫా కిడ్ అయినప్పటికీ మన ఆచార సంప్రదాయాలను నిర్వహించడానికి అనుమతిచ్చిన కుమారుడికి థ్యాంక్స్ చెబుతూ పోస్ట్ పెట్టింది. అనసూయ కొడుకు ఉపనయనం వీడియో ప్రస్తుతం నెట్టింట సందడి చేస్తోంది.

# అబ్దుల్ కలాం బయోపిక్‌లో ధనుష్..



భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం బిగ్ స్క్రీన్ పై ఆవిష్కృతం కాబోతోంది. ఆయన స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని ఇప్పుడు సినిమాగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. 'కలాం' అనే పేరుతో ఈ బయోపిక్ తెరకెక్కనుంది. దీనికి 'మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా' అనేది ట్యాగ్ లైన్. ఇందులో నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్టర్ ధనుష్ ప్రధాన పాత్ర పోషించనున్నారు. కేన్స్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ ను అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు ఓ ఇంట్రెస్టింగ్ పోస్టర్ ను ఆవిష్కరించారు.

'కలాం' చిత్రానికి బాలీవుడ్ ఫిలిం మేకర్ ఓం రౌత్ దర్శకత్వం వహించనున్నారు. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఏకే ఎంటర్టైన్మెంట్స్, టీ-సిరీస్ సంస్థలు ఈ క్రేజీ ప్రాజెక్ట్ ను సంయుక్తంగా నిర్మించనున్నారు. అభిషేక్ అగర్వాల్, అనిల్ సుంకర, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. "రామేశ్వరం నుండి రాష్ట్రపతి భవన్ వరకు, ఒక లెజెండ్ ప్రయాణం ప్రారంభ మవుతుంది.. ఇండియన్ మిస్సైల్ మ్యాన్ వెండితెర పైకి వస్తున్నాడు. పెద్దగా కలలు కనండి. మరింత ఎత్తుకు ఎదగండి" అని ఓం రౌత్ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు.

ఓం రౌత్ చివరగా ప్రభాస్ తో 'ఆదిపురుష్' చిత్రాన్ని తెరకెక్కించి విమర్శలు ఎదుర్కొన్నారు. రామాయణం ఆధారంగా రూపొందిన ఈ చిత్రం, బాక్సాఫీస్ దగ్గర ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. ఆ సమయంలో దర్శకుడిపై విపరీతమైన ట్రోలింగ్ జరిగింది. దీంతో కాస్త గ్యాప్ తీసుకున్న ఓం.. అబ్దుల్ కలాం బయోపిక్ అనౌన్స్‌మెంట్ తో సెన్సేషన్ క్రియేట్ చేసాడు. ఓం రౌత్ ఫిల్మోగ్రఫీ పరిశీలిస్తే.. ఎక్కువగా జీవిత చరిత్రలనే తెరకెక్కించారు. బాల గంగాధర్ తిలక్ బయోపిక్ గా 'లోకమాన్య', 'తానాజీ' కథతో హిస్టారికల్ మూవీ, శ్రీరాముడి స్టోరీతో 'ఆదిపురుష్' సినిమాలు రూపొందించారు. ఈ క్రమంలో కలాం బయోపిక్ బాధ్యతను భుజానికి ఎత్తుకున్నారు.

రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు సాగిన భారతరత్న పురస్కార గ్రహీత డా.అబ్దుల్ కలాం ప్రస్థానం ఎందరికో స్ఫూర్తిదాయకం. రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ లలో పని చేసిన కలాం.. 'మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచారు. ప్రధానమంత్రి శాస్త్రీయ సలహాదారుగా, భారతదేశ 11వ రాష్ట్రపతిగా సేవలందించారు. నిరాడంబరమైన కుటుంబం నుంచి వచ్చి గొప్ప ఏరోస్పేస్ శాస్త్రవేత్తగా, ప్రజల రాష్ట్రపతిగా ఎదిగిన కలాం జీవితాన్ని వెండితెరపై ఆవిష్కరించబోతున్నారు. ఇందులో టాలీవుడ్ నిర్మాతలు అభిషేక్ అగర్వాల్, అనిల్ సుంకర భాగం పంచుకోవడం గమనార్హం.

# జ్యోతికని విమర్శించలేదు.. ఆమె సారీ చెప్పింది





సిమ్రాన్ ఆ మధ్య స్టేజ్ మీద కొన్ని కామెంట్లు చేసింది. ఈ మధ్య ఓ తన తోటి నటి ఫోన్ చేసిందట. ఎందుకు ఆంటీ రోల్స్ చేస్తున్నావు అని అడిగిందిట. ఇక ఆమె చేసే డబ్బా రోల్స్ కంటే నేనే వేసే పాత్రలు బెటర్ అని సిమ్రాన్ చెప్పుకొచ్చింది.డబ్బా అనే పదాన్ని వాడటంతో అందరూ జ్యోతిక అని అనుకున్నారు. కానీ ఆమె జ్యోతిక మీద కామెంట్ చేయలేదట. తాజాగా ఆ విషయం మీద సిమ్రాన్ రియాక్ట్ అయింది.

సిమ్రాన్ ప్రస్తుతం కోలీవుడ్‌లో ట్రెండ్ అవుతోంది. టూరిస్ట్ ఫ్యామిలీతో సిమ్రాన్ బ్లాక్ బస్టర్ హిట్‌ను కొట్టేసింది. సిమ్రాన్, శశి కుమార్ జంటగా నటించిన ఈ టూరిస్ట్ ఫ్యామిలీ ఇప్పుడు కోలీవుడ్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తోంది. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఆ మధ్య సిమ్రాన్ చేసిన కామెంట్లు వైరల్ అయ్యాయి. తనను ఓ నటి ఆంటి రోల్స్ చేస్తున్నావేంటి? అని గేలి చేసిందట. ఆమె చేసే డబ్బా రోల్స్ కంటే నేను చేసే ఆంటీ రోల్స్ బెటర్ అన్నట్టుగా సిమ్రాన్ కౌంటర్లు వేసింది.

ఇక సిమ్రాన్ అలా డబ్బా అనే పదాన్ని వాడటంతో అది డబ్బా కార్టెల్ అనే వెబ్ సిరీస్ గురించి అని, డబ్బా కారెక్టర్ అని జ్యోతికని సిమ్రాన్ అనేసిందని అంతా ఫిక్స్ అయ్యారు. ఇక సిమ్రాన్, జ్యోతిక మధ్య ఆ డబ్బా అనే పదం మాత్రం చిచ్చు పెట్టినట్టు అయింది. ఇక తాజాగా సిమ్రాన్ ఈ వివాదం మీద స్పందించింది. తాను జ్యోతికను ఉద్దేశించి డబ్బా అని కామెంట్ చేయలేదని క్లారిటీ ఇచ్చింది.

నేను ఎవరి కోసం ఆ మాటలు అన్నానో.. వారి వరకు ఆ మాటలు రీచ్ అయ్యాయి.. ఆమె తిరిగి నాకు కాల్ చేసింది.. క్షమించమని కోరింది.. అలా మాట్లాడి ఉండకూడదు అని రియలైజ్ అయింది అంటూ సిమ్రాన్ ఆ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టేసింది. జ్యోతికని ఉద్దేశించి తాను అనలేదని, డబ్బా కార్టెల్ వెబ్ సిరీస్ తాను కూడా చూశానని, బాగానే ఉందంటూ సిమ్రాన్ చెప్పుకొచ్చింది.

టూరిస్ట్ ఫ్యామిలీ మీద నార్మల్ ఆడియెన్స్ మాత్రమే కాకుండా సెలెబ్రిటీలు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. సూపర్ సూపర్ సూపర్ అంటూ సూపర్ స్టార్ రజినీ సైతం టూరిస్ట్ ఫ్యామిలీ టీంను పొగిడేశాడు. అంతే కాకుండా దర్శకధీరుడు రాజమౌళి అయితే ఈ మధ్య కాలంలో వచ్చిన ది బెస్ట్ మూవీ అని ప్రశంసలు కురిపించేశాడు. అద్భుతమైన స్టోరీ అని, అంతకంటే అద్భుతంగా తీశాడని డైరెక్టర్‌ను పొగిడేశాడు. ఇక ఆ యంగ్ దర్శకుడు అయితే రాజమౌళి ప్రశంసలకు గాల్లో తేలిపోయాడు. తాను ఎప్పుడూ కూడా రాజమౌళి నుంచి ప్రశంసలు అందుకుంటానని అనుకోలేదని పోస్ట్ వేస్తూ ఎమోషనల్ అయ్యాడు. ప్రస్తుతం ఈ మూవీ వంద కోట్ల వైపు పరుగులు పెడుతోంది. ఇక త్వరలోనే ఈ చిత్రాన్ని తెలుగులోకి కూడా డబ్బింగ్ చేసి వదిలేలా ఉన్నారు. ఇప్పటికే ఓవర్సీస్‌లో మంచి కలెక్షన్లతో ఈ చిత్రం దూసుకుపోతోంది.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.